1
నవతెలంగాణ
వరంగల్
ఆదివారం | మే 05, 2024 | www.navatelangana.com

పటిష్ట ఏర్పాట్ల మధ్య ఈవీఎంల కమిషనింగ్ : ఏఆర్ఓ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

పటిష్ట ఏర్పాట్ల మధ్య ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఏఆర్ఓ, బల్దియా కమీ షనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ మాట్లాడుతూ వరంగల్ పార్ల మెంట్ నియోజకవర్గ పరిధి వరంగల్ (తూర్పు) నియో జక వర్గాని కి చెందిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అదనపు కలెక్ట ర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమ క్షంలో ఏనుమాములలో శనివారం స్ట్రాంగ్ రూంను తెరిచి ప్రారం భించడం జరిగిందని నియోజకవర్గానికి కేటాయించబడిన మా స్టర్ ట్రైనర్‌ల ఆధ్వర్యంలో 21 టేబుల్స్‌ను ఏర్పాటు చేసి వరం గల్ (తూర్పు) నియోజక వర్గానికి కేయిం చబడిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్‌లు వీవీప్యాట్‌లను సరియైన పద్ధతిలో బ్యాలెట్ పేపర్ అడ్రస్ ట్యాగ్ లను ఇంక్ పేపర్ తో సహా సీల్ చేసి పోటీలో



ఉన్న 42 మంది అభ్యర్థులకు ఒక్కో అభ్య ర్థికి ఒక్కో ఓటు వేసి మొత్తం ఈవీఎంలలో ఐదు శాతం యంత్రాలలో బీయులలో 1000 ఓట్లు మాక్‌పోల్ చేసి రాజకీయ పార్టీల సమ క్షంలో పోటీ చేయు అభ్యర్థుల సమక్షం లో గుర్తులను లోడింగ్ చేయడం జరుగుతుం దని, ఈ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకా రం సిసిటివి కెమెరాలపర్యవేక్షణలో మెటల్ డిటెక్టర్ ల కనుసన్నలలో ఎలాంటి మొబైల్ ఫోన్ లను కమిషనింగ్ నిర్వహించు కేంద్రం లోకి అనుమతి లేకుండా రెండురోజుల్లో పూర్తి చేయడానికి ఆదేశాలు జారీ చేశామని తెలి పారు.ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అదనపు కమిషనర్ సంధ్యా రాణి, వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుధీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్ల మెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీ ర్ కుమార్‌ను భారీ మెజా ర్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు ఎల్లావుల లలిత యాదవ్ అన్నారు. శనివారం 14వ డివిజన్ సుందరయ్య నగర్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గంద్రతి భాస్కర్ అధ్యక్షతన డివిజన్ బూత్ కమిటీ సమావేశం నిర్వహించగా లలితయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి, బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్, జంగం రాజు, పసులాది మల్లయ్య కొంగర సుదర్శన్, పత్రి రాజా పోశాలు, పస్తం యాదగిరి గంధం గోవింద్, కొత్తపల్లి యాదగిరి, కట్ల నాగరాజు, ఎస్డి.అఫ్జల్, సురేందర్, భూక్య శంకర్, కేతిరి సమ్మ క్క, రంగరాజు విజయ, పున్నం ప్రభాకర్, రాజమౌళి, గంద్రాతి నవీన్, ఎండి.సలీం,హైమావతి, కొత్తపెల్లి అనిల్, సునీల్, ఏలియా, వీరాచారి, మంచాల ప్రేమలత, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

ఓటుతోనే సమాజంలో మార్పు

నవతెలంగాణ-ఖానాపురం



సమాజంలో అవినీతిని మార్చేశక్తి అహింస పద్ధతిలో బ్రహ్మాస్త్రంలాంటి ఓటు అనే ఆయుధం తోనే మార్పు సాధ్యమవుతుందని రాష్ట్ర వినియోగదారుల కార్యదర్శి గిరిగాని సుదర్శన్, స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ప్రతిని ధి బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. వినియోగదారుల సంఘం,స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యం లో కొత్తూరు, రాగంపేట గ్రామాల్లో ఉపాధి హామీ పను లు చేస్తున్న కూలీలకు ఓటరుచైతన్య కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార శాశ్వతం అనుకునే నే తలకు ప్రజలు తమ శక్తివంతమైన ఓటుతో తమకు నచ్చిన నిజాయితీ పరు లను ఎన్నుకొని దేశ అభివృద్ధికి ప్రగతిబాట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగిని సారంగం, మైస వసంత, కారో బార్ యాకయ్య ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం, పటిక స్వాధీనం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ రైల్వే స్టేషన్ నుంచి రెండు ద్విచక్ర వాహనాల మీద తరలిస్తున్న బెల్లం, పట్టికను పట్టుకు న్నట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. ద్విచక్ర వాహనాల మీద 1.60 క్వింటాళ్ల నల్లబెల్లం, 20 కిలోల పట్టికను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిదన్నారు. పట్టుకున్న ద్విచక్ర వాహనాలతోపాటు సంగెం మండలం బిఆర్ఎం తండాకు చెందిన గుగులోతు సునీత, శ్రీకాంత్ , చెన్నరావుపేట మండలము నారాయణ తండా చెందిన బానోతు విజయ్‌కుమార్ అనే ముగ్గురుపై కేసునమోదు చేసి 1.60 క్వింటాళ్ల బెల్లం, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

నెక్కొండలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ



మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో రెండవ రోజు నెక్కొండ పట్టణంలోని బొడ్రాయి సెంటర్ నుంచి అంబేద్కర్ నగర్, రాజీవ్ నగర్ , పోలీస్‌స్టేషన్‌రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించుకున్నట్లైతే నెక్కొండను అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలందరూ చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో పోరిక బలరాంనాయక్ గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరీ సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కేవీ సుబ్బారెడ్డి, బండి శివ, పోలిశెట్టి భాను ప్రకాష్, రామారపు రాము, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఎండి అన్వర్, కొత్తకొండ గణేష్, ఎడ్ల వెంకన్న, వడ్డే సూర్యనారాయణ, పెదకాసు మల్లయ్య, ఎండి ఫక్రుద్దీన్ పాష, వడ్డే సంతోష్, ముద్ర బోయిన శ్రీకాంత్, పెండ్యాల రాజశేఖర్, తాళ్లపల్లి భాస్కర్, తాళ్లూరి తిరుపతి, పొట్లపల్లి వీరస్వామి, ఎండి హమీద్, వడ్డూరి కుమార్, ఎండి.అమీర్, వనం ఏకాంతం, విజయ్,రామగిరి అనిల్, జమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ-ఎలుగూరు రైల్వేస్టేషన్‌ల మధ్య వాగ్యానాయక్ తండా సమీపాన రైలు నుండీ ప్రమాదవశాత్తు జారి పడటం వలన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే జీఆర్‌పి ఎస్ఐ ఐలయ్య తెలిపారు. మృతుడు వయస్సు సుమారు 25-30 మధ్య ఉంటుందని గుర్తు తెలియని రైలు నుంచి వాటి జారిపడి మృతి చెందినట్లు గుర్తించామన్నారు. మృతుడు 5.6 ఎత్తు, ఎరుపు రంగు, నల్లని తల వెంట్రుకలు, నల్లని గడ్డం మీసాలు కలిగి ఉండి గుర్తించుటకు కుడిచేతిపై ఉమ అనే పేరుతో హిందీలో పచ్చబొట్టు ఉందని, మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరచినట్లు చెప్పారు.

మాటలు ఆకాశంలో...చేతలు పాతాళంలో

నవతెలంగాణ-పర్వతగిరి



కాంగ్రెస్ పార్టీ నాయకు చెప్పే మాటలు ఆకాశంలో, చేతలు మాత్రం పాతాళంలో ఉంటున్నాయని బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు విమర్శించారు. మండలంలోని తుర్కల సోమారం, జమాల్‌పురం, గోరుగుట్ట తండాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పే మాటలేమో ఆకాశంలో వున్నాయని, చేతలేమో పాతాళంలో వున్నాయని అన్నారు.కాంగ్రెస్ అహంకారాన్ని ఎంపీ ఎన్నికల ద్వారా దెబ్బ కొట్టాలన్నారు. సమిష్టిగా కృషి చేస్తే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుడు మారేపల్లి సుధీర్‌కుమార్ వరంగల్ ఎంపీగా గెలుపొందడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, బోయినపల్లి యుగేందర్‌రావు, మాజీ సర్పంచ్‌లు చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, బానోతు వెంకన్న నాయక్, పిడుగు రేణుక-సాయిలు, చిన్నం లక్ష్మి నారాయణ, దుర్గారావు, కొల్లూరి రవి,బూర శ్యామ్, రాపాక మధు, లావుడ్య బాబునాయక్, బాల్లే వెంకట్ రాజు, బానోతు దేవేందర్, రాపాక రమేష్, ప్రభాకర్, శేఖర్, రాజ శేఖర్, జంగిలి భాస్కర్, డెక్క రవి, బాబు, యాకయ్య, వీరన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్లకు వరంగల్ ఎంపీగా మళ్లీ మహిళకు అవకాశం !?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 40 ఏండ్ల తర్వాత మహిళ ఎంపీగా ఎన్నికయ్యే అవకాశం వచ్చింది.1984లో తొలిసారి టిడిపి నుండి పోటీ చేసిన డాక్టర్ టి.కల్పనాదేవి తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కమాలుద్దీన్ అహ్మద్‌పై 8,456ఓట్లమెజార్టీతో విజయం సాధించి ఎంపిగా ఎన్నికయ్యారు. నాటి నుండి మళ్లీ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఏఒక్క మహిళ నేత ఎంపిగా ఎన్నిక కాలేదు. 2024 తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ కడియం కావ్య బరిలోకి దిగారు. 40 ఏళ్ల క్రితం డాక్టర్ కల్పనాదేవి ఎంపిగా ఎన్నికైతే ఈసారి డాక్టర్ కడియం కావ్యకు ఎంపిక య్యే ఛాన్స్‌దక్కే అవకాశముందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇందుకు ఈ పార్లమెంటు నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే వుండడం కారణంగా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఏదేమైనా ఈసారి మరోమారు మహిళ నేత ఎంపిగయ్యే అవకాశాలు అధికంగా వుండడం ఆసక్తికరంగా మారింది.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 1984లో తొలిసారి టిడిపి నుండి పోటీ చేసిన డాక్టర్ టి.కల్పనాదేవి ఎంపిగా ఎన్నికయ్యారు. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో తొలి మహిళ ఎంపి డాక్టర్ టి.కల్పనాదేవి. నాటి నుండి నేటి వరకు మరో మహిళ ఎంపి ఈనియోజకవర్గం నుండి ఎంపిగా ఎన్నిక కాలేదు. 1984లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ టి. కల్పనాదేవి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ ప్రత్యర్థి కమాలుద్దీన్ అహ్మద్‌పై 8,456 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి ఎంపిగా ఎన్నికయ్యారు. డాక్టర్ టి. కల్పనాదేవి 1989 లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం సురేందర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ టి.కల్పనాదేవి 1998, 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 1998 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అజ్మీరా చందూలాల్ చేతిలో 24,801 ఓట్ల మెజార్టీతో ఓటమి , 1999 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బోడకుంటి వెంకటేశ్వర్లు చేతిలో 13,336 ఓట్ల మెజార్టీతో పరాజయం పాలయ్యారు.





డాక్టర్ కడియం కావ్యకు ఛాన్స్..

40ఏండ్ల తరువాత వరంగల్ పార్ల మెంటు నియోజకవర్గంలో మరో మహిళ నేత ఎంపిగా ఎన్ని కయ్యే అవకాశం వచ్చింది. 1984లో ఎంపిగా ఎన్నికైన టి. కల్పనాదేవి డాక్టర్ కాగా, తాజాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కడియం కావ్య డాక్టర్ కావడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ ప్రభంజనంలో ఆనాడు టిడిపి అభ్యర్థిగా డాక్టర్ టి. కల్పనాదేవి ఎంపిగా విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో మరో మూడుసార్లు పోటీచేసినా మళ్లీ డా క్టర్ టి.కల్పనాదేవికి పరాజయం తప్పలేదు. తాజా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య బరి లోకి దిగడం, ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ నియోజక వర్గాలు కాంగ్రెస్‌చేతిలోనే వుండడంతో భారీ మెజార్టీతో డాక్టర్ కావ్య గెలుస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంటు నియోజక వర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆయా పార్టీలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పాలకుర్తి, భూపాలపల్లి, పరకాల నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు 6 లక్షల 63 వేల 556 ఓట్లు రాగా, బిఆర్ఎస్ పార్టీకి 5 లక్షల 3 వేల 298 ఓట్లు వచ్చాయి. బిజెపికి 1లక్షా 4వేల533 ఓట్లు రావడం గమనార్హం. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో సమీప బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీకి 1లక్షా 60 వేల 263 ఓట్ల ఆధిక్యత వుంది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసి ఎమ్మెల్యే అయిన కడియం కావ్య తండ్రి కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో 'కడియం'కు వచ్చిన 7 వేలమెజార్టీని కాంగ్రెస్ మెజార్టీలో కలుపలేదు. ఇదిలావుంటే బిజెపికి ఈ 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వచ్చిన ఓటింగ్ 1 లక్షా 4 వేల 533 ఓట్లు కావడం గమనార్హం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరే మహిళ ఎంపీలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మహిళా నేతలే ఎంపీలుగా ఎన్నికయ్యారు. 1984లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో డాక్టర్ టి.కల్పనాదేవి (టిడిపి) ఎంపిగా ఎన్నిక కాగా, 2019లో మహబూబాబాద్ పార్లమెంటు నుండి మాలోత్ కవిత (బిఆర్ఎస్) ఎంపిగా గెలిచారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 1999 ఎన్నికల తర్వాత మరో మహిళ నేత ఎంపిగా పోటీ చేసిన దాఖలాలు లేవు. 2008 ఉపఎన్నికల్లో హన్మకొండ పార్లమెంటు నియోజకవర్గంలో నాడు కాంగ్రెస్ అభ్యర్థిగా కొండా సురేఖ పోటీ చేసి ఓడిపోయారు. తాజా పార్లమెంటుఎన్నికల్లో వరంగల్ పార్ల మెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య పోటీచేస్తుండగా, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో బిఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత పోటీ చేస్తున్నారు. వరంగల్ పార్లమెంటు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు కాంగ్రెస్ పార్టీ బలం, ఆమె తండ్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండదండలు, ఆయన అనుభవం తనను విజయతీరాలకు చేర్చుతుందని కావ్య బలంగా విశ్వసిస్తున్నారు. మహబూబాబాద్‌లో మాలోత్ కవిత (బిఆర్ఎస్) ఏటికి ఎదురీదుతున్న పరిస్థితి వుంది. ఏదేమైనా ఈ తాజా ఎన్నికల్లో మరోమారు మహిళ ఎంపిగా ఎన్నికయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాజకీయ పండితులు జోస్యం చెబుతున్నారు.

ఈవీఎంల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఈనెల 13న నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నిల పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్‌చంద్ సమక్షంలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంల రెండవ ర్యాండమైజేషన్ పూర్తిచేయడం జరిగిందని వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గపరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో గల 295 పోలింగ్ బూత్‌లకు 1106 బ్యాలెట్ యూనిట్లు, 368 కంట్రోల్ యూనిట్లు, 413 వీవీప్యాట్‌లను, పాలకుర్తిలోని 296 పోలింగ్ బూత్‌లకు1110 బ్యాలెట్ యూనిట్లు, 370 కంట్రోల్ యూనిట్లు, 414 వీవీప్యాట్‌లను, వరంగల్ తూర్పులోని 230 పోలింగ్ బూత్‌లకు 862 బ్యాలెట్ యూనిట్లు, 287 కంట్రోల్ యూనిట్లు, 322 వీవీప్యాట్‌లను, వర్ధన్నపేటలోని 279 పోలింగ్‌బూత్‌లకు 1046 బ్యాలెట్ యూనిట్లు, 348 కంట్రోల్ యూనిట్లు, 390 వివి ప్యాట్‌లను, భూపాలపల్లిలోని 317పోలింగ్ బూత్‌లకు 1208 బ్యాలెట్‌యూనిట్లు,412కంట్రోల్ యూనిట్లు, 459వీవీప్యాట్‌లను,బియులు,సియులు125 శాతం, వీవీప్యాట్లు 140 శాతం ఆన్‌లైన్ ద్వారా కేటాయించడం జరిగిందిని, పరకాల, వరంగల్ పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్లకు ఆదివారంఈవీఎంల రెండవ ర్యాండమైజేషన్ చేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 42 మంది వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం తపాల శాఖ పోస్ట్ ద్వారా స్వీకరించే సర్వీస్ ఓటర్ల బాలట్ పేపర్లను భద్రపరిచే బ్యాలెట్ పేపర్ బాక్స్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ శ్రీనివాస్, ఆర్డీఓ సిదం దత్తు, కలెక్టరేట్ ఏవోశ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వనారాయణ, విజయ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18న చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యనిర్వాహక సభ్యుల పదవులకు ఈనెల18న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి తాబేటి శ్రీధర్ శనివారం తెలిపారు. గత ఏడాది నవంబర్ 3న చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థకు మూడేళ్ల పదవీకాలానికిగాను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సర్వసభ్య సమావేశం ఆమోదితనంతరం ఎన్నికల షెడ్యూల్ విడుదల విడుదల చేసి, నామినేషన్ పత్రాల పరిశీలన, పోటీ అభ్యర్థుల ప్రకటన అనంతరం కొందరు సభ్యులు వేసిన కేసులతో జిల్లా కోర్టు, రాష్ట్ర హైకోర్టు యధాతదా స్థితిని కొనసాగించమని వచ్చిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు తదుపరి ఎన్నిక ప్రక్రియను నిలిపివేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఒకటవ అదనపు వరంగల్ జిల్లా జడ్జి, హైకోర్టు ఉన్నత న్యాయస్థానంలో తీర్పులు వెలువరించి మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. తదనుగుణంగా మధ్యలో నిలిపివేసిన ఎన్నికల ప్రక్రియను తిరిగి కొనసాగించుటకు శుక్రవారం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి మధ్యలో నిలిచిన ఎన్నికల ప్రక్రియను తిరిగి కొనసాగించుటకు ఏకగ్రీవంగా తీర్మానించి వరం గల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యనిర్వాహక సభ్యుల పదవులకు అనగా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, లతోపాటు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యుల స్థానాలకు ఈనెల 18న పాత గ్రీన్ మార్కెట్ సమీపంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఓట్ల లెక్కింపు,ఫలితాలు ప్రకటిస్తామన్నారు.

ఈనెల 12న ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇదివరకు ప్రకటించిన పోటీదారుల నామినేషన్ పత్రాలు ఉపసంహరణ, అనంతరం పోటీ అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలి

నవతెలంగాణ-రాయపర్తి



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మం డలంలోని తిర్మలా యపల్లి, మైలారం, గన్నారం, రాయపర్తి గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలకు దిశానిర్దేశం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించాలంటే బిఆర్ఎస్ పార్టీతో సాధ్యమన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ మచ్చలేని నాయకుడని ఉన్నత విద్యావంతుడని తెలిపారు. తెలంగాణ మలి దశ ఉద్యమం నుండి పార్టీ కోసం పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు పదవుల కోసం పార్టీలు మారి నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని దుయ్యబట్టారు.

నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా విజయకేతనం ఎగరవేయడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, జిల్లా నాయకుడు బిర్లా సుధీర్ రెడ్డి, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్, రైతుబంధు కోఆర్డినేటర్ సురేందర్ రావు, మండల ఉపాధ్యక్షుడు ఎండి.నయీం, ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాశీనాథం, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడాలి : సీపీ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-వరంగల్

నేరానికి పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షపడే విధంగా పోలీస్ అధికారులు విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారు లకు సూచించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివి ధ నేరాల్లో నేరస్తులకు కోర్టులో యావజ్జీవ కారాగార శిక్ష విధించడంలో విశేష కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దర్యాప్తు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ కోర్టు విధులు నిర్వహించే పోలీస్ అధికారులు కోర్టు, భాధితులు, పోలీసులు వారధిగా నిలుస్తూ శిక్షల శాతం ఘనసీయంగా పెంచాల్సిన బాధ్యత పోలీస్ సిబ్బందిపై వుందని. నేరంచేస్తే తప్పకశిక్ష పడుతుందనే నమ్మకాన్ని నేరస్తులకు భయం కలిగించాలన్నారు. ముఖ్యంగా నేరస్తులకు కోర్టులో శిక్షపడటం ద్వారా బాధితులకు కొద్దివరకు స్వాంతన చేకూరడంతో పాటు పోలీసులపై నమ్మకం గౌరవం పెరుగుతుందని. అలాగే మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడిన నేరస్తులకు తప్పక శిక్షపడేందుకుగా కోర్టుడ్యూటీ పోలీస్ అధికారులు, దర్యాప్తు పోలీస్ అధికారులు తీవ్రంగా కృషి చేయాలని, గ్రేవ్ కేసుల్లో నేరస్తులకు వందశాతం శిక్ష పడేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని, రానున్న రోజుల్లో మరింత ప్రతిభ కనబరిచి నేరస్తులకు శిక్షలు పడటంలో తెలంగాణలోనే వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రథమస్థానం వుండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, డిప్యూటి డైరెక్టర్ ప్రాసిక్యూషన్ యం. సత్యనారాయణ,సీసీఆర్ ఏసీపీ డేవిడ్‌రాజు, ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావు,గణేష్, మామునూర్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, అడిషినల్ పిపిలు రంజిత్, రాజమల్లరెడ్డి, స్టేవేస్‌తోపాటు ఎస్ఐలు,హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు,హోంగార్డులు,సిసిఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఎమ్మెల్యే

- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-పర్వతగిరి

కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. జెడ్పీటీసీ బానోతు సింగిలాల్ ఆధ్వర్యంలో శనివారం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని,రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలులేకుండా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల, గ్రామనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్య గెలుపు ఖాయం : జాటోత్ శ్రీనివాస్‌నాయక్

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో, అన్నారం షరీఫ్, తుర్కల సోమారం, కొంకపాక, మంగ్యా తండా,కల్లెడ,నారాయణ పురం, జమాల్ పురంలోని బూత్ 257లో శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిసి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని 33 గ్రామాల పార్టీ అధ్యక్షులు, 45 బూత్ కన్వీనర్లు ఈరోజు ఉదయం 6 గంటలకు ప్రతి గడపకు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి మేనిఫెస్టో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి అధ్యక్షులు కూసం రామచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, సునీల్ రావు, సయ్యద్, అర్షద్ బాబా, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా, సీనియర్ నాయకులు నజీర్, చల్ల శేఖర్, షేక్ షఫీ, సోనీ, వంగాల రవీందర్, వడ్లకొండ శ్రీను, ఎల్లగౌడ్,జున్ను కనకయ్య యాదవ్, గొడుగు రమేష్,రాజబాబు,బంటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్‌కే పూర్తి మద్దతు

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలో ఎస్సీ, ఎస్టీల పూర్తి మ ద్దతు కాంగ్రెస్‌కే ఇస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం మండల ఎస్సీ, ఎస్టీ వర్గాల నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమావేశంలో బానోత్ భాస్క ర్, కందికట్ల స్టైలాబ్ బాబు, బొట్ల కనకరాజు, మాజీ సర్పంచ్ వెంకట్రాం, మంద రవీందర్, మునిగె కుమార స్వామి, కాసర్ల రాములు, జిల్లా కుమార స్వామి, సాంబయ్య పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-దుగ్గొండి



పార్లమెంట్ ఎన్నికల దష్యా శాంతి భద్రతల విషయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు నర్సంపేట సబ్ డివిజన్ పోలీసులతో సోమవారం దుగ్గొండి మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ పోలీసు కవాతు నిర్వహిస్తున్నామని ఎసిపి కిరణ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దుగ్గొండి సిఐ రాజగోపాల్, నర్సంపేట టౌన్ సిఐ రమణ మూర్తి, నెక్కొండ సిఐ చంద్రమోహన్, ఎస్సైలు పరమేష్, రామారావు, అరుణ్ కుమార్, ప్రవీణ్, రఘుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | మే 05, 2024 | www.navatelangana.com

గ్రామాల్లో వికలాంగులకు, వయో వృద్ధులకు హోం ఓటింగ్ ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో మంచంపై లేవలేని, నడవలేని స్థితిలో ఉన్న ఓటర్లతో ఎన్నికల అధికారులు శనివారం వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు హక్కు వినియోగించేలా చేసి రహస్య పద్ధతిలో ఓట్లను బ్యాలెట్ బాక్స్ లలో సేకరించారు. మండలంలోని కొప్పుల గ్రామంలో మూడు ఓట్లను, సాదోనిపల్లి, కాట్రపల్లి, పత్తిపాక, శాయంపేట, మైలారం గ్రామాలలో ఒక్కొక్కరి వద్ద నుండి ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు, ఎస్సై ప్రమోద్ కుమార్, రూట్ ఆఫీసర్ల సమక్షంలో వద్దుల నుండి ఓట్లను బ్యాలెట్ బాక్స్ లలో సేకరించారు. ఈ బ్యాలెట్ బాక్స్ ను భూపాలపల్లి నియోజకవర్గంలోని స్ట్రాంగ్ రూమ్లో భద్రపరచనున్నట్లు అధికారులు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలలో 11 మంది వద్ద ఓటర్లను గుర్తించగా, శనివారం 8 మంది ఓటర్ల నుండి ఓట్లను సేకరించామని, మిగిలిన మూడు గ్రామాల నుండి ఒక్కొక్క ఓటును ఆదివారం సేకరిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. వద్దుల నుండి పోలింగ్ స్టేషన్ తరహాలోనే ఓటు హక్కు వినియోగం చేస్తున్నట్లు తెలిపారు.



ఆత్మకూరు : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో వికలాంగులకు, వయో వద్దులకు హోమ్ ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ తెలిపారు. ఆత్మకూరు మండలంలో వికలాంగులు ,వయో వద్దులు మొత్తం 46 హోం ఓటర్లు కాగా ఒకరు మరణించారు. కావున 45 ఓటర్లు ఉన్నారని పరకాల ఆర్డిఓ వెల్లడించారు. శుక్రవారం 18 ఓటర్లు ఓటు వేయాల్సి ఉండగా 17 మంది మాత్రమే ఓటు వేశారు. శనివారం 18 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరో 10 మంది ఆదివారం నాడు తమ ఓటు హక్కును వినియోగించు కొనున్నట్లు ఆర్డిఓ వెల్లడించారు.

ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రతలు పాటిద్దాం

- డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు

నవతెలంగాణ-హనుమకొండ



వేసవికాలంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలని హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు అన్నారు. వాతారణశాఖ వారి హెచ్చరికల ప్రకారం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజలు జిల్లాలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం, వడగాలులు వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. వేసవికాలంలో వడ దెబ్బకు గుర్రైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం),మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంటరావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలుగాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడగల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, చల్ల, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వరచర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు, ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు. ముఖ్యంగా పిల్లలు, వద్దులు,గర్భిణీ స్త్రీ లు, ఇతర అనారోగ్యంతో బాధపడేవారు వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. బయట పనికి వెళ్ళేవారు ఉదయం, సా యంత్రం వేళల్లో పనిచేసుకొని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.

ప్రతీ ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రం, అంగన్వాడీకేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామపం చాయతీల్లో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్నవారు ఉపయోగించుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు. ఎన్నికల విధులు, ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనే వారు తగిన వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జాతీయ పురస్కారానికి ఎంపికైన భాస్కరాచారి

నవతెలంగాణ-హన్మకొండ



తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాలకు గాను ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధపూర్ణ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం తెలిపారు. భాస్కరాచారి వివిధ హోదాల్లో సామాజిక, సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా ఆయనను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈనెల 19న ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా భాస్కరాచారికి పురస్కారం ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరు



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామం జాతీయ రహదారి ములుగు జిల్లా సరిహద్దుపై స్థానిక పోలీసులు ఏప్రిల్ 18 నుండి చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్నారు. శనివారం పరకాల ఏసిపి కిశోర్ కుమార్ కటాక్షపూర్ చెక్ పోస్టను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న అధికారులతో మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఏసీపీ వెంట సిఐ క్రాంతికుమార్, ఎస్సై రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సావుల్ల కిష్టయ్య తండ్రి సారయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు గంగుల మనోహర్‌రెడ్డి, గుర్రం రవీందర్, నాయకులు కుడ్లే సుధాకర్ రావు, దాసి శ్రావణ్, పైడి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు : చల్లా

నవతెలంగాణ-నడికూడ



వరంగల్‌లో వంద శాతం విజయం బీఆర్ఎస్‌దేనని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని వరికోల్, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, నడికూడ గ్రామాల్లో బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారిగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్‌లో భారీ మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇటు కాంగ్రెస్‌కు అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని అన్నారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో అధికార కాంగ్రెస్‌పై విఫలమైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, మేడిపల్లి శోభన్ బాబు, నాయకులు నందికొండ గణపతిరెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, భీముడి నాగిరెడ్డి, తిప్పర్తి సాంబశివ రెడ్డి, నల్లెల లింగమూర్తి, గురిజపల్లి ప్రకాష్ రావు, సుదాటి వెంకటేశ్వర్ రావు, చందా కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సప్లమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్





నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారంనిర్వహించారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పర్యవేక్షణలో అధికారులు నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అదనపు బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో పోటీదారులు ఎక్కువమంది ఉన్న నేపథ్యంలో అదనంగా వెయ్యి బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల కమిషన్ కేటాయించగా సప్లమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను అధికారులు నిర్వహించారు. పరకాలకు 638, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 651 బ్యాలెట్ యూనిట్లు, కోర్టు ఆదేశాల మేరకు పరకాలకు 17 బ్యాలెట్ యూనిట్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 16 బ్యాలెట్ యూనిట్లు, అదేవిధంగా వివిప్యాట్లను ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు నారాయణ, వెంకటేష్, సంబంధిత అధికారులతో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

రాబోయే ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ ఫెసిలిటేషన్ సెంటర్ లోని ఆరు కేంద్రాలను పరిశీలించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురించి ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ లో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను పార్లమెంటుకు పంపిద్దాం

నవతెలంగాణ-హసన్‌పర్తి



పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను పార్లమెంటుకు పంపిద్దామని బీసీవిద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఆల్ యూనివర్సిటీ ఇంచార్జ్ అరగంటి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గా నిలబడినటువంటి వారిని భారీమెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపి స్తేనే బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి హక్కుల కోసం పోరాడడానికి అ వకాశం ఉంటుందన్నారు. యావత్ బీసీ సమాజం అంతా కలిసికట్టుగా మన బీసీనాయకుల్ని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. బీసీ కులగణ న జరగాలన్నా, బీసీలకు రిజర్వేషన్లు పెరగాలన్నా, బీసీ సామాజిక వర్గం నుంచి గలమెత్తి కొట్లాడే నాయకులు ఉండాలన్నారు. ప్రతి ఒక్క బీసీ ఆలోచన చేసి ఏ నియోజకవర్గంలోనైతే బీసీలు ఎన్నికల పార్టీ గుర్తింపు పొందిన నాయకులకి అండగా నిలబడి వారి గెలుపు కోసమే కష్టపడి బీసీ జెండాను భుజస్కందాలపైన వేసుకొని బీసీ వాదాన్ని గుండెల్లో నింపుకొని బీసీల సత్తాను చాటాలని యావత్ బీసీ సమాజం గర్వపడే విధంగా ముందుకు పోవాలని కోరారు. ఈ ఎన్నికల్లో బీసీలను గెలిపించు కుంటేనే మనకు తగిన గౌరవం ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను ఒక చిన్నచూపు చూస్తున్నాయని ఓటరు యంత్రాలుగా వాడుకుంతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జెండాలు మోసేది మనం. దండాలు పెట్టేది మనం. జైలు కొట్టేది మనం. ఒక్కసారి ఆలోచన చేసి మన బీసీల ఓటుని మన బీసీ నాయకులకు వేసు కుంటేనే మనకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆలోచన చేసి మన పిల్లల భవిష్యత్తును ఆలోచించి జనాభా పరంగా 60 శాతానికి పైగా ఉన్నటువంటి వాళ్ళం మన బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి మన బీసీ నేతలను గెలిపించుకోవాలని యావత్ బీసీ సమాజాన్ని కోరారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్ : ఏసీపీ

నవతెలంగాణ-హన్మకొండ

చింత పండు, యూరియా బస్తాల మధ్య గంజాయి రవాణాకు పాల్పడు తున్న నలుగురు గంజాయి ముఠాసభ్యులను హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి రూ.2.35 లక్షల విలువైన 9.5 కిలోల గంజాయితో పాటు 4 సెల్ ఫోన్లు, చింతపండు బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వివరాలను హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. పోలీసులు అరెస్టుచేసిన నిందితులైన ఈదర కృష్ణ నాగేశ్వరరావు, అనుమోలు వెంకటరమణ ఇరువురు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ సీలేరులో ప్రస్తుతం పరారీలో ఉన్న సురేష్ వద్ద గంజాయి కొనుగోలు చేసి దానిని ఎవరికీ అనుమానం రాకుండా చింతపండు, యూరియా బస్తాల నడుమ రహస్యంగా భద్రపరిచి హన్మకొండలో పరిచయం ఉన్న మహ్మద్ అబ్దుల్ రహీమ్, శ్రీకర్ త్రిపాఠిలకు అందజేసేందుకు హన్మకొండ బస్టాండ్‌కు చేరుకున్నారు. బస్టాండ్ పరిసరాల్లో అనుమానస్పదంగా



తిరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో బస్ లో వచ్చిన ఇద్దరు నిందితులు, స్థానికంగా ఉన్న నిందితులకు చింత పండు బస్తాల్లో భద్ర పర్చిన గంజాయిని విక్రయించే క్రమంలో హనుకొండ ఎస్ఐ శ్రవణ్‌కుమార్ తన సిబ్బందితో వెళ్లి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నిందితులు గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నట్లుగా తెలిపారు.

వారి వద్ద ఉన్న గంజాయి, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

వేముల రోహిత్ కేసు పునర్‌విచారణ చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

వేముల రోహిత్ కేసుపై పునర్విచారణ చేసి న్యాయంజరిగేలా చూడాలని కేయూ పీడీఎస్‌యు కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ అవరణలో జరిగిన విలేఖరుల సమావేశంలో కేయూ పీడిఎస్‌యూ నాయకుడు మర్రి మహేష్ మాట్లాడారు. ఏడేళ్ళ క్రితం హెచ్ సియూ లో పిహెచ్ డి స్కాలర్ విద్యార్థి వేముల రోహిత్ అప్పటి వీసి అప్పారావు ఇబ్బందులను తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఏడు సంవత్సరాల తర్వాత కోర్టులో కేసు విచారణ జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా రోహిత్ ఎస్సి కాదని పోలీసులు సమర్పించిన నివేదికను తప్పుడు నివేదికగా భావిస్తూ కేసును పునర్విచారణ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం డిమాండ్ చేస్తొందన్నారు. హెచ్ సియూలో రోహిత్ ఆత్మహత్య దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలన సష్టించిందన్నారు. వెలివాడ పేరుతో విద్యార్థి, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశాయన్నారు. అనంతరం వేసిన కమిటీలు అన్ని రోహిత్ వేముల ఎస్‌సి అని తేల్చి చేప్పాయన్నారు. కాని ఏడు సంవత్సరాల తర్వాత జరిగే విచారణలో రోహిత్ వేముల ఎస్‌సి కాదని పోలీస్ వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా కోర్టు కేసు కొట్టేయడం బాధాకరమైన విషయమన్నారు.

రోహిత్ వేములకు న్యాయం జరగాలని చేసిన ఉద్యమాలలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ లు కూడా పాల్గొని న్యాయం జరిగేంతవరకు జరిగే పోరాటంలో మేము కూడా భాగస్వాములై న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. కావున రోహిత్ వేముల కేసులో దోషులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసి అప్పారావు, బిజెపి, ఎబివిపి నాయకులను కాపాడే ప్రయత్నం చేయకుండా రోహిత్ వేముల కేసువిషయంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కేసు పునర్విచారణ చేసి దోషులకు శిక్ష పడేలా చేసి రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు కల్పించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ డి.సంజయ్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని సూరంపేట, తహరాపూర్, గట్లకానిపర్తి, మైలారం, శాయంపేట గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను ఆయన సందర్శించి పరిశీలించారు. దివ్యాంగులను తీసుకెళ్లడానికి ర్యాంపు సౌకర్యం, పోలింగ్ స్టేషన్లలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పోలింగ్ సిబ్బందికి నీటి వసతి, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో పోలింగ్ స్టేషన్ల ముందు నీడ కోసం టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సుభాషిని, ఏఎస్ఓ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శిలు మడికొండ రత్నాకర్, నాగశ్రీ, అజయ్, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

కూలీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలు ప్రస్తుత ఎండ తీవ్రతగా ఉండడం వల్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని మాజీ వైస్ ఎంపీపీ జనగాం కిరణ్ సూచించారు. సిద్దాపురంలో ఉపాధి హామీ కూలీలకు దాదాపు 250 మందికి మజ్జిగ ప్యాకె ట్లను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పూర్తి పని దినాలు కల్పించేలా కృషి చేస్తుందన్నారు. ప్రతీ నిరుపేదలు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేసవి సీజన్ లో ఎండ తీవ్రతతో అనారోగ్యానికి గురయ్యే పరిస్తితి ఉందని కూలీకి వచ్చే వారు ఉదయాన్నే వచ్చి ఎండ ఎక్కువ కాక ముందే ఇళ్లలోకి వెళ్లాలని కోరారు.

గ్రామంలో ఉపాధి హామీ కూలీల సంఖ్య ఇంకా పెంచాలన్నారు. చెరువులో తీసే పూడికే మట్టిని రైతులందరూ పంట పొలాలల్లో వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, పదవ తరగతి పాస్అయిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని అధ్యాపకులు, సిబ్బంది ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించే త్రై బజార్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింగారపు శ్రీధర్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ఫ్లెక్సీలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఈసి, హెచ్ఈసి కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు నర్సింగ్, ఉన్నత చదువుల్లో ఉత్తీర్ణత సాధించడంతో తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలబడుతున్నారని అన్నారు. విద్యార్థులకు వేల రూపాయల తెలుగు అకాడమీ పుస్తకాలు ఇస్తున్నామని, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కాలర్షిప్ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ కళాశాల ప్రకటనలకు మోసపోకుండా తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హిమబిందు, సునీల్, శైలేందర్, వేణు, కల్పన, మల్లికార్జున్, డాక్టర్ రవీంద్ర నాయక్, శ్రీనివాస్, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేషన్‌కు చేరిన గంటూర్ పల్లి జీపీ వివాదం

- దాడి చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు
- మాజీ సర్పంచ్, ఆమె భర్తపై కేసు నమోదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని గంటూర్ పల్లి పంచాయతీ కార్యాలయంలో బిల్లుల చెల్లింపుల విషయంపై పంచాయతీ కార్యదర్శి పొడిషెట్టి రజనీ, మాజీ సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ, ఆమె భర్త మల్లారెడ్డి ల మధ్య కొద్ది కాలంగా వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే శుక్రవారం పంచాయతీ కార్యాలయం అవరణలో జరిగిన వివాదం చిలికి చిలికి గాలివానలా తయారైంది. వారి మధ్య జరిగిన వాగ్వాదం చివరకు దాడికి దారితీసింది. పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్, ఆమె భర్త పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. బిల్లు చెల్లింపు విషయంలో తనను ఇబ్బంది పెట్టారాదని మీకు ఉపాధి హామీలో బిల్లు చెల్లింపు జరిగిందని తిరిగి అదే బిల్లు చెల్లిస్తే ఆడిట్‌లో నా వ్యక్తిగతంగా నష్టపోవడమే కాకుండా నా ఉద్యోగానికి ముప్పు వస్తుందని పంచాయతీ కార్యదర్శి రజనీ చెప్పడంతో వివాదం ముదిరింది. దీంతో మాజీ సర్పంచ్, ఆమె భర్త బిల్లు చెల్లించే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని తెగేసి చెప్పడమే కాకుండా కార్యదర్శి బ్యాగు, సెల్ ఫోన్ లాక్కుని దౌర్జన్యం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రజనీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు విధినిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దౌర్జన్యం చేయడమే కాకుండా ఆమె విధులకు ఆటంకం కలిగించి దాడి చేసి బెదిరింపులకు పాల్పడిన గంటూర్ పల్లి మాజీ సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ, ఆమె భర్త మల్లారెడ్డిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ తోనే పేద ప్రజల సంక్షేమం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-దామెర



కాంగ్రెస్ తోనే పేద ప్రజల సంక్షేమం అభివద్ధి అని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శనివారము దామెర మండలంలోని ప్రతి ఎంపీటీసీ పరిధిలోగల గ్రామాలలో సమావేశాలను ఏర్పాటు చేసి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై అత్యధిక ఓట్లను వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు .మండలంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి ఎంపీటీసీ పరిధిలో గల గ్రామాలలో సమావేశాలను ఏర్పాటు చేసి ప్రసంగించారు. కోగీలవాయి., లాదెళ్ల ,దామెర, దుర్గంపేట ఊరుగొండ , పసరుగొండ, పులుకుర్తి, తక్కలపాడు మొదలైన గ్రామాలలో సమావేశాలను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలలో అమలు చేస్తున్న ఐదు గ్యారంటీల గురించి అమలు చేస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం అభివద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి రైతుల రెండు లక్షల రూపాయల రుణమాఫీ అవుతుందని అన్నారు. పేద మహిళల కోసం 2500 రూపాయల మహాలక్ష్మి పథకాన్ని ఎన్నికల అనంతరం అమలు చేస్తారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న మాయమాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు .కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని పార్లమెంట్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా సైనికుల వలె పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీలత రాధాకష్ణ, హెచ్ నాగేశ్వరరావు , పోలేపాక శ్రీనివాస్ ,దామెర శంకర్, బిక్షపతి, సుధాకర్ ,దుబాషి రాజేందర్, శనిగరపు కళా సుధాకర్, కరుణాకర్ రెడ్డి, లింగారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని నారాయణగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.రఘు అవినీతికి పాల్పడుతున్నారని గ్రామనికి చెందిన చెందిన మజ్జిగ లింగం, గంటే కష్ణయ్యలు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. గ్రామంలో నూతన గహ నిర్మాణ అనుమతికి, ఇతర గ్రామ పంచాయతీ పనులకు డబ్బులు వసూలు చేస్తున్నాడని, స్థానికంగా నివాసం ఉండకుండానే ఇంటి అలవెన్స్ తీసుకుంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. జీపీ కార్యదర్శిపై విచారణ జరిపి తగినచర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అంతేకాకుండా ఆర్‌టీఐ కింద సమాచారం కోరినా ఇవ్వకుం డా చట్టం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉపాధిహామీ పనులకు వెళ్లి వడదెబ్బతో మృతిచెందిన మండలంలోని చింతలపల్లి కి చెందిన ఎండి ఫకీర్ మహ్మద్ కుటుంబాన్ని వ్యవసాయ కార్మిక సంఘం టికేయంయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రాజ్ కుమార్‌లు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన ఎండి ఫకీర్ మహమ్మద్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు.

పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన మెడికల్ కిట్లు, మంచినీటి సౌకర్యము, టెంటు ఇవి తప్పకుండా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ముస్లీంలతో సమావేశమైన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ముస్లిం మైనార్టీ నాయకులతో శనివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. త్వరలో జరగనున్న పార్లమెంట్‌ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని, ఆ దిశలో ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించాలని ఆయన మైనార్టీ నాయకులకు సూచించారు. మైనార్టీలకు కాంగ్రెస్ అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్ షరీఫ్, ఉపాధ్యక్షులు అయూబ్, టౌన్ అధ్యక్షులు అజారుద్దీన్, మున్ని బేగం, మత పెద్దలు అబ్దుల్ ఆఫీస్, ఇతర మైనర్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎస్ఎంసి మాజీ చైర్మన్ సుధాకర్

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల బీఆర్ఎస్ నాయకులు, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బొట్టు సుధాకర్ కాంగ్రెస్‌లో చేరారు. శనివారం జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండలాధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బొట్టు సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల్లకిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య, కొయ్యడ శీను, అమృత రెడ్డి, మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, చింతల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం : బడికె ఇందిర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మహిళలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. శనివారం జనగామ మండలం ఓబుల్ కేశపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ కూలీలకు రోజు రూ.400, ప్రతి పేద మహిళలకు ఏడాది లక్ష రూపాయలను, అసంఘటిత రంగ కార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగారావు, బడికె కృష్ణస్వామి, ఎంపీటీసీ కొమ్ము సుజాత జగదీష్, ఓబుల్ కేశపూర్ మాజీ సర్పంచ్ దూసరి ఉప్పలయ్య గౌడ్, గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నక్క సుమలత మల్లేష్, మండల నాయకులు మిద్దెపాక సిద్దులు, సూదగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి స్వీప్ కార్యక్రమంలోభాగంగా భారత ఎన్నికల సంఘం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లకు కల్పిస్తున్న సదుపాయాల గురించి శనివారం జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల ఏర్పాటు, ప్రత్యేక క్యూ పద్ధతి, వారిని ఇంటి నుంచి పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చేందుకు ఆటో సదుపాయం, పోలింగ్ కేంద్రానికి వచ్చిన తర్వాత నడవలేని వారి కొరకు వీల్ చైర్ సదుపాయం కల్పించినట్లు వివరించారు. జిల్లాలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడబ్ల్యూడీ, వయోవృద్ధుల నోడల్ అధికారి సరిత, డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీఓలు, వయోవృద్ధుల, వికలాంగుల అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్ జెండర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఎన్ఎస్‌యుఐ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అనుమతులు లేని పాఠశాల పేరుచెప్పి ప్రజలను, విద్యార్థులను, అధికారులను తప్పుదారి పట్టిస్తున్న వైష్ణవి స్కూల్ యాజమాన్యంపై చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ పట్టణాధ్యక్షులు కార్తీక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభిగౌడ్ మాట్లాడుతూ వైష్ణవి స్కూల్ 2018లో ఎటువంటి అనుమతులు లేకుండా పాత బిల్డింగ్ నుండి కొత్త బిల్డింగ్ మార్చి, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ షిఫ్ట్ పర్మిషన్, ఫైర్ సేఫ్టీ లేకుండా శ్రీ చైతన్య అనే కార్పోరేట్ విద్యా సంస్థ పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అప్పట్లో ఎన్ఎస్‌యుఐ అధికారులకు ఫిర్యాదు చేసిందన్నారు. ఫిర్యాదు మేరకు అప్పటి కలెక్టర్ దేవసేన ఆదేశాలతో విచారణ జరిపిన అధికారులు పాఠశాలను సీజ్ చేశారని తెలిపారు. ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్‌ను కూడా ఫోర్జరీ చేసినట్లు అప్పట్లో అధికారులు విచారించి తేల్చినట్లు, ఆ మేరకు పోలీస్‌స్టేషన్లో ఎఫ్ఐఆర్ కూడా జరిగిందన్నారు. ఇటీవల కొంతమంది అధికారుల అండదండలతో దొడ్డిదారిన సీజ్ చేసిన పాఠశాల బిల్డింగ్‌కే యాజమాన్యం అనుమతి సంపాదించిందన్నారు. శ్రీ చైతన్య స్కూల్ పేరు చెప్పి అడ్మిషన్స్ తీసుకుంటున్న సదరు పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ లింగాలగణపురం మండలాధ్యక్షులు ధీరజ్ గౌడ్, పట్టణ కమిటీ సభ్యులు మల్లికార్జున, జనగామ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-డెస్క్

మండలంలోని మంచుప్పుల మాజీ సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య మైలారం మాజీసర్పంచ్ గుగులోతు లక్పతి నాయక్, సిరిసన్న గూడెం మాజీ సర్పంచ్ తొట్టె కొమురుమల్లు, హరిజన కాలనీ మాజీ సర్పంచ్ బుర్కా కుమారస్వామి, వల్మిడి ఎంపీటీసీ తాళ్ల సోమనారాయణ, వావిలాల మాజీ ఎంపీటీసీ ముత్తినేని కర్ణాకర్,తొర్రూరు మాజీసర్పంచ్ పసులాది అబ్బయ్యలతోపాటు టీఎస్‌కే తండా, ముత్తారం,లక్ష్మీనారాయణ, పాలకుర్తి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు సుమారు వెయ్యి మంది ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతిరెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం కుమార్, భూమా రంగయ్య, గాదపాక భాస్కర్, పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, గుగ్గిళ్ళ ఆదినారాయణ, లావుడియా భాస్కర్, బొమ్మగాని భాస్కర్, బండిపెల్లి మనమ్మ మాదాసు హరీష్, చిలువేరు కృష్ణమూర్తి, చిలువేరు బాలరాజు, కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, గుగులోతు రాంసింగ్ నాయక్, నీరటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించండి

- సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట





నిరంతరం ప్రజా సమస్యలపై హక్కుల కోసం పోరాడే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జాంగిర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం జహంగీర్‌ను గెలిపించాలని పోచన్నపేట గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు భువనగిరి నియోజకవర్గ ప్రజా సమస్యలపై ఎటువంటి అవగాహన ఉన్న వ్యక్తులు కాదని అన్నారు. ప్రజల కోసం పోరాడే ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, శాఖ కార్యదర్శి మహంకాళి జనార్థన్, నాయకులు ఇంకా ఎల్లయ్య, కిష్టయ్య, సిద్ధులు, మల్లయ్య పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించండి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ

నర్మెట్ట : ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తున్న సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ ప్రజలకు పిలుపు నిచ్చారు.శనివారం మండలంలోని అమ్మపురం, వెల్దండ, గ్రామాలలో పార్టీ మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నసింహులు అధ్యక్షతన జరిగిన ప్రచార కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా చందు నాయక్‌తో కలిసి ఎస్వి రమ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టులు కష్టజీవుల ఇంటి ఆడబిడ్డలా లాంటివారని, వారినికంటికీ రెప్పలా కాపాడుకోవాలన్నారు. చొక్కాలు మార్చినంత తేలికగా పార్టీలు మారుస్తూ కులమతాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవలని చూస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. స్విస్ బ్యాంకుల్లోని డబ్బు తెచ్చి భారతీయ పౌరుడికి 15 లక్షల రూపాయలు చొప్పున ఎకౌంట్లో 100 రోజుల్లో జమ చేస్తామని చెప్పి పదేళ్ల గడిచినా 10 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ 35 ఏళ్లుగా నిస్వార్ధంగా పేదల తరపున ఉద్యోగాన్ని సైతం వదిలి కృషి చేస్తున్నాడని చెప్పారు. ప్రజలు తమ ఓట్లు గెలవాలంటే నీతికి నిజాయితీకి పట్టం కట్టాలని జహంగీర్‌కు ఓట్ల వేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పండుగ రాజారాం, కృష్ణమూర్తి, కమలాకర్, లక్ష్మీనారాయణ, హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి - కావ్యను గెలిపించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి సీపీఎం బలపరిచిన వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రైతాంగసాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి సీపీఎం మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ ఈ దేశాన్ని సర్వనాశనం చేసిందని, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా ప్రైవేట్ పరం చేసిందని అన్నారు. రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాలరాసిందని, దళితులు, మైనార్టీల మీద దాడులు కొనసాగించిందని మండిపడ్డారు. దేశంలో అతిపెద్ద కుంభకోణం ఎలక్ట్రోల్ బ్రాండ్ల రూపంలో అవినీతి చేసిందని, అవినీతికి పాల్పడిన అనేకమంది బడా వ్యాపారులను దేశం దాటించిందని దుయ్యబట్టారు. దేశంలో కార్పోరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పిందనిపేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో కొనసాగిన కేసీఆర్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా పాలన కొనసాగించిన బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే నైతికత కోల్పయిందన్నారు. ఇప్పుడు కేసీఆర్ మాటలను ఎవరు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని లౌకిక తత్వాన్ని పెంపొందించాలన్న ఆలోచనతో ప్రజలకు మెరుగైన పాలన అందించాలని ఇండియా కూటమి ఏర్పడిందని, ఇండియా కూటమికి సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, వరంగల్ పార్లమెంటు స్థానానికి ఇండియా కూటమి భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ శాఖలు ఉన్న గ్రామాలలో విస్తృతంగా కడియం కావ్య గెలుపు కోసం ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికిరా రాజు, శ్రీలత, గోగుల సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఒగ్గుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొడకండ్ల

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం అన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రేగుల తండాల్లో ఉపాధి కూలీలతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన ప్రజలందరికీ నాయకులకు పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించి తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కడియం కావ్య కూడా అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కూలీలను కోరారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయడం జరిగిందని ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, ఆయా గ్రామపార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దయాకర్ రావు ప్రచారం

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలోని లేవుడు చెరువు సమీపంలో ఉపాధి పని చేస్తున్న ఉపాధి కూలీలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సుధీర్ కుమార్‌కు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని మళ్లీ బీఆర్ఎస్ పార్టీని ప్రజల ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాదయ్య, ఎంపీపీ జ్యోతి, మార్కెట్ చైర్మన్ రాము, మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని శివునిపల్లిలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వీటీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఏటా వేసవిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ 10ఏండ్లుగా సేవలు అందిస్తూ, ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ వంతు బాధ్యతగా భావించి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దాత పార్శి శ్రీనివాస్ సహకారంతో చల్లని మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలో వికాసతరంగిణి అధ్యక్షులువీటీ శ్రీనివాస్,కార్యదర్శి నాగబండి వెంకట్రం నర్సయ్య బాధ్యులు కుసుమ రమేష్, యంజాల ప్రభాకర్, మోగుదుంపురం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా
- ఖర్చుల వివరాలను ప్రతిరోజూ అందించాలి
- ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అధికారులు పారదర్శకంగా ఎన్నికలను చేపట్టాలని, జవాబుదారీతనంతో పని చేయాలని, చెక్ పోస్టుల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎన్నికల ఖర్చుల వివరాలను అభ్యర్థులు ప్రతిరోజూ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ సీతారాంలతో కలిసి భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ లోక్‌సభ ఎన్నికల విధుల నిర్వహణ పనితీరుపై ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయపరిశీలకులు మాట్లాడుతూ రోజువారీగా నివేదికలను నిర్దేశించిన సమయంలోనే అందజేయాలన్నారు. మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిని నియంత్రించేందుకు చెక్‌పోస్ట్‌లపై గట్టి నిఘా పెంచాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్ టీంలు పకడ్బందీగా పనిచేయాలని సూచించారు. సీ-విజిల్ యాప్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రచార సమావేశాలను పూర్తి స్థాయిలో వీడియో కవరేజీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు 1950 కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఒక్క ఫోన్ కాల్‌కు వెంటనే స్పందించాలని, ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. బ్యాంకుల ఖాతాల లావాదేవీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎన్జీవోలకు సంబంధించి ఖాతాల లావాదేవీల వివరాలపై తక్షణం నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమీకృత కంట్రోల్ రూంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఉపఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ పరిశీలించారు.

జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా చెక్ పోస్టులు (3) ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఎలెక్టోరల్ రోల్ నోడల్ అధికారి, డీఆర్డీఓ మొగులప్ప, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి వై.రాజేందర్‌రెడ్డి, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి కుమారస్వామి, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, ఇతర సంబంధిత నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కావ్య' తన మతాన్ని, కులాన్ని నిరూపించుకోవాలి

- కడియం శ్రీహరి జిల్లా రాజకీయల్లో ఒక శకుని
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



ముస్లిం మతాచారం పెళ్లి చేసుకున్న కడియం కావ్య తన కులాన్ని, మతాన్ని నిరూపించుకోవాలని, కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఒక శకుని పాత్ర పోషించారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని చీటూరు, కిష్టగూడెం, కుందారం,పటేల్‌గూడెం,నవాబుపేట, వడిచర్ల, కోత్తపల్లి, నేలపోగుల, వనపర్తి, నెల్లుట్లగ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డిచర్లలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజయ్య మాట్లాడుతూ బైండ్ల కులం పేరుతో పోటీ పడనున్న కావ్య మొదట తమ కుల, మతం ఏమిటో చెప్పాలని, దొంగ సర్టిఫికెట్‌తో 60 సంవత్సరాలగా రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యనాయకులను పంపించి కాంగ్రెస్‌లో చేరమంటే చేరిన కడియం శ్రీహరి రేపు మోడీ రమ్మంటే కూడా బీజేపీ పార్టీలోకి వెళ్తావు కదా..? అని అన్నారు. కడియం శ్రీహరికి బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపుతో గుంటనక్క కడియం శ్రీహరికి, కావ్యకు బుద్ధి చెప్పాలి అన్నారు. మాదిగలంతా ఏకం కావాలి- కడియం కావ్యను ఓడించాలి అన్నారు. దయన్న ఏడుసార్లు గెలిచి ఒక్కసారి ఓడిపోతే ఒక అమ్మాయి చేతిలో ఒడిపోయావ్ అని హేళనగా మాట్లాడుతున్నావ్ కడియం శ్రీహరి నువ్ పద్నాలుగున్నర సంవత్సరాలు మంత్రిగా ఉండి కూడా మూడుసార్లు ఒడిపోతివి కదా అని మండిపడ్డారు. ఒక ఉద్యమకారుడు సుధీర్ కుమార్‌ని గెలిపించుకుందామా..! ఒక దళితద్రోహి, నమ్మకద్రోహి, నమ్మించి గొంతుకోసి, గుంటనక్క కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు ఓటేస్తామా..? అని ప్రజలందరు ఆలోచించుకోవలసిందిగా కోరుతున్న అన్నారు. నువు నిజంగా నిజాయితీ కలిగిన వ్యక్తి అయితే కేసీఆర్ నీ కూతురికి ఎంపీ టిక్కెట్ ఇచ్చినప్పుడే మాకు వద్దు. వేరే వాళ్లకు ఇవ్వండి అని చెప్పాలి కదా..! కేసీఆర్, కేటీఆర్‌ని మభ్యపెట్టి బ్లాక్ మెయిల్ చేసి టిక్కెట్ తెచ్చుకుని, పెద్దాయన దగ్గర పెద్ద ముఠా.! చిన్నాయన దగ్గర చిన్న ముఠా.!! తెచ్చుకుని నమ్మించి గొంతుకోయడం నీకు ఎంతవరకు తగును అన్నారు. నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల కష్టార్జితంతోటి గెలిచిన నువ్వు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేతి గుర్తుమీద గెలవాలని కడియం శ్రీహరికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసిలు సిద్దులు, రాజిరెడ్డి, మంగమ్మ యాదగిరి, నాయకులు భాస్కర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, శ్రీశైలం, గణేష్, విష్ణు, శ్రీహరి, పరుశరాములు, సోమిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ముఖ్యనాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్, గ్రామాధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

భార్యను దూరం చేసిన పోలీసులు

- సీపీ, డీసీపీకి ఫిర్యాదు చేసిన భర్త

నవతెలంగాణ-జనగామ

నా భార్యను బలవంతంగా నా నుండి పాలకుర్తి పోలీసులు దూరం చేశారని బాధిత భర్త ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన గుండమ్మలను అఖిల్ తొర్రూరు మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన కీర్తితో గత వారం రోజుల క్రితం ఇద్దరు మేజర్లు కావడంతో జిల్లాలోని చిలుకూరు గుట్ట వద్ద ప్రేమ వివాహం చేసుకున్నారు.విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు బంధువులు పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌కు ఇద్దరినీ తీసుకెళ్లారు. ఈ క్రమంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న అఖిల్‌పై అనేక ఆరోపణలు చేసి తమ వద్ద నుండి తన భార్య కీర్తిని తనకు కాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా జనగామ డిసిపి వద్దకు వెళ్లి కలవమని చెప్పడంతో శనివారం బాధితు భర్త అఖిల్‌తో పాటు మా తల్లి బంధువులు డీసీపీ సీతారాంను కలిశారు.అనంతరం మీడియాతో అఖిల్ మాట్లాడుతూ కీర్తి తాను ప్రేమించుకుని ఇద్దరు మేజర్ కావడంతో చిలుకూరు గుట్ట వద్ద పెళ్లి చేసుకుందామని తెలిపారు.

తమను పాలకుర్తి ఎస్ఐలు పిలిపించి నానా బూతులు తిట్టారని ఆరోపించారు.కీర్తిని వదిలిపెట్ట వదిలిపెట్టి వెళ్ళిపోవాలని పాలకుర్తి ఎస్ఐ బెదిరించినట్లు చెప్పారు. లేనిపోని ఆరోపణలు చెప్పి కీర్తితో బలవంతంగా లెటర్ రాయించుకుని వారి తల్లిదండ్రులతో ఎస్సై పంపించినట్లు తెలిపారు.

సాంప్రదాయ బద్ధంగా పెళ్లి చేసుకున్న భార్యాభర్తలను ఇద్దరికి న్యాయం చేయవలసిన పోలీస్ స్టేషన్ సాక్షిగానే ఎస్సైలు తమని వేరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ పోలీస్ స్టేషన్ నుండి అయితే కీర్తిని తన నుండి దూరం చేశారు అదే పోలీస్ స్టేషన్ అధికారులు కీర్తిని పిలిపించి తాము సంసారం చేసుకునేలా చేయాలని కోరారు.



సీపీఎం ఆధ్వర్యంలో నేడు ఎన్నికల సభ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం జరిగే భారీ ఎన్నికల సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక బాలాజీ గార్డెన్స్‌లో ఎన్నికల సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల సభలో ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూక్యా మురళి నాయక్, డాక్టర్ రామచంద్రనాయక్, కోరం కనకయ్యలతో పాటు సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్.వీరయ్య, జి.నాగయ్యలు పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల సభకు సుమారు 5000 మందిని సమీకరించి రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించే కర్తవ్యంలో భాగంగా సీపీఎం పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు సుర్నపు సోమయ్య, ఆకుల రాజు, గుణగంటి రాజన్న, అల్వాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-ఇనుగుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ జీపీఏ సాధించిన చిన్న ముప్పారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను ఆ గ్రామంలోని యాదవ యంగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు బొల్ల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులు మార్గం అంజలి 9.8, బొమ్మన బోయిన మల్లేష్ 9.2, వరికుప్పల మనిషా 9.0 ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గూడా వెంకన్న, ఎంపీటీసీ కదిరి జగన్, మార్గం మల్లయ్య, కార్పోతుల ఉమేష్, నర్రా యాకాంబరం, జక్కుల యాకన్న, సూరబోయిన యాకన్న, కృపాకర్, రాజీవ్, మహేష్, లింగయ్య, యాకాంబరం, రాజు, నరేష్ యూత్ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల ఆదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగించిన కెసిఆర్‌ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే, మతతత్వ బీజేపీ పార్టీని మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జాటోత్ రమేష్, ఉపాధ్యక్షులు బీకు, సోషల్ మీడియా ఇన్చార్జి యజేందర్, బూత్ అధ్యక్షుడు లాకావత్ వీరన్న, సురేందర్, రాజేందర్, మాజీ వార్డు సభ్యులు భద్రు నాయక్, దాసు, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

లీగల్ సెల్ కోఆర్డినేటర్‌గా కిషన్ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల లీగల్ సెల్ కోఆర్డినేటర్‌గా మండల కేంద్రానికి చెందిన హైకోర్టు అడ్వకేట్, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్‌ను ఎన్నుకున్నట్లు శనివారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకంతో లీగల్‌సెల్ కోఆర్డినేటర్‌గా ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఎన్నికపై మండల కాంగ్రెస్ నాయకులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బలరాం నాయక్‌కు మాతృవియోగం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి లక్ష్మి బాయి (100) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం వరంగల్ అరవింద హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య తెలిపారు. నేడు వరంగల్ (హన్మకొండలో) దహన సంస్కరాలు జరుగుతాయని తెలిపారు. లక్ష్మీబాయి మృతి పట్ల డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఘన పురపు అంజయ్య సంతాపం ప్రకటించారు.



తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ అభివృద్ధి చెందిందంటే అది కేసీఆర్‌తోనే సాధ్యమైందని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మదనతుర్తి గ్రామంలో ఆపార్టీ మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డితో కలిసి ఆ గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము అనిల్ అధ్యక్షతన ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎంపీ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హాయంలో అన్ని రంగాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి కోట్లాది నిధులు తీసుకొచ్చి తెలంగాణను అభివృద్ధి పరిచేందుకు కృషిచేసిన వ్యక్తి కేవలం కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు చేసిన మేలు లేదని అన్నారు. ఈ మాజీ సర్పంచ్ కొమ్ము అనిల్, ఎంపీటీసీ ఇస్లావత్ దూడి, నాయకులు ఆకుల జగ్గయ్య, బొజ్జ నాయక్, మంద అశోక్, గోపగాని యాకన్న, పనికిర భిక్షం, పద్మావతి, శ్రీను, యాకన్న, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలా వచ్చా ఆశీర్వదించి ఓటేయండి

- ప్రచారంలోఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత

నవతెలంగాణ-గూడూరు

ఆడబిడ్డలా వచ్చాను... ఆశీర్వదించండి... ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధి చేసి చూపెడతానని మహబూబాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. శనివారం మండలంలో విస్తృత ప్రచారం చేపట్టారు. మండల కేంద్రంలో బొల్లపల్లి, అయోధ్యపురం, గాజులగట్టు, మదనాపురం, పొనుగోడు గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎన్నో సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించానన్నారు. మీ ప్రాంత వాసిగా గతంలో మీకు ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసిన అనుభవం నాకు ఉందని ప్రజా సమస్యలపై పట్టు ఉందంటూ తమను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, వైస్ ఎంపీపీ ఆర వీరన్న, గుండెంగా ఎంపీటీసీ బోడ కిషన్, మండల కో ఆప్షన్ నెంబర్ రహీం, మండల టౌన్ అధ్యక్షులు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎలక్షన్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్స్ నియామకం

నవతెలంగాణ-గూడూరు



ఎలక్షన్ మేనేజ్మెంట్ పార్లమెంట్ కోఆర్డినేటర్ సభ్యులుగా గూడూరు మండలానికి చెందిన కత్తి స్వామిని ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ నియమించారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో మేకల వీరన్న, కత్తి స్వామి, ఎస్.నాగేశ్వరరావులను నియమించినట్లు తెలిపారు. నియామకానికి సహకరించిన ఏఐసీసీ నాయకులు స్పోక్స్ పర్సన్ కత్తి వెంకటస్వామి, కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్, ఎంఎల్ఏ డాక్టర్ మురళి నాయక్, టిపిసిసి కార్యదర్శి వెన్నం శ్రీకాంత రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జెన్నరెడ్డి భరత్ చంద్రర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల పాలు

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ



మిగుల బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టి, వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, రాష్ట్రం బాగుపడాలంటే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ఆక్షేపించారు. రిడిజైన్ పేరుతో లక్షకోట్లకు కాళేశ్వరం వ్యయాన్ని పెంచి నాణ్యతా లోపంగా నిర్మించి నేడు ప్రజా ధనాన్ని వృథా చేశారని ఆయన మండి పడ్డారు. తెలంగాణ మళ్లీ పునర్నిమాణం జరగాలని, అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఎంపీ ఎన్నికల్లో బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరారు. శనివారం ఆయన మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల, లచ్చుతండా, జర్పులతండా, ఉల్లేపల్లి, లూనావత్ తండ, అబ్బాయిపాలెం, గాలివారిగూడెం,వీరారం తదితర గ్రామాల్లో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తానంచర్ల గ్రామం నుంచి పార్టీలోకి చేరిన వారిలో జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు రావుల వెంకట్ రెడ్డి, సీత వీరభద్రం, ఎర్ర భిక్షం, మధు, పి.మల్లయ్య, పీ.వీరన్నలతో పాటుగా 50 మంది కార్యకర్తలు, గుండెపుడి గ్రామంలో మాజీ ఎంపీటీసీ బర్మావత్ వీరన్న, బర్మావత్ లింగ్య, బింగి సోమలింగం, వీరన్న, నాగరాజు, సోమన్న, రాజు, నూనావత్ రామ, రాజయ్యలతో పాటుగా 150మంది కార్యకర్తలు, లూనావత్ తండా నుంచి లూనవత్ వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లూనావత్ భద్రు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ లింగ్య, బానోతు భిక్షం, బానోత్ సైదులు, లూనావత్ రవి, లూనవత్ సక్కు, బానోత్ తులసీ, లూనావత్ రాములుతో పాటుగా 100మంది కార్యకర్తలు, భూక్య అలు నాయక్ ఆధ్వర్యంలో భూక్య తండాకు చెందిన సుమారు 500మంది కార్యకర్తలు, ఉల్లేపల్లి నుంచి బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ చెలమల మహేష్‌రెడ్డి, మాచర్ల భిక్షపతి, అబ్బాయిపాలెం నుంచి కురియాముల అప్పాయ్య, పీ.వీరన్న, కే.కృష్ణ, దారవత్ రూప్లా, యాకూబ్ జానితో పాటుగా సుమారు 150మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారందరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే నేడు రాష్ట్రంలో సాగు నీటికి, ఆర్థిక వనరుల ఏర్పాటుకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. యువతకు ఉపాధి కల్పించటంలో విఫలమై, మిగుల బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి నేడు రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి మోయలేని భారం వేసిన గత పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, నూకల శ్రీరంగా రెడ్డి, షేక్ అఫ్జల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఐ మాజీ కమిషనర్ గుగులోత్ శంకర్, మరిపెడ యూత్ నాయకుడు కుడితి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డు అదుపు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని చీన్య తండా సమీపంలో ఉన్న చిట్టిపాక చెరువులో నుండి భారీ ఎత్తున మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. మండలంలో నిర్మితమవుతున్న బీటీ రోడ్డు కాంట్రాక్టర్ గత వారం రోజులుగా టిప్పర్‌లతో మట్టిని తరలిస్తున్నారు. జెసిబి, హిటాచిలతో చెరువులో పెద్ద పెద్ద గోతులు తవ్వుతున్నారు. ఇంత భారీ ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారులలో చలనం లేదని, ఇది రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఒకవైపు టిప్పర్ల సౌండ్, మనుషులు కూడా కనపడని దుమ్ము, ధూళితో నిండిన రహదారుల పై ముందు ఏ వాహనం వస్తుందో కూడా తెలియని పరిస్థితిలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అనుమతులు లేకుండా ఇంత భారీ ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తుంటే రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ అధికారులు కానీ పట్టించుకునే పాపాన లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రయివేటు భూముల్లో మట్టి తవ్వకానికి జిల్లా అధికారులు సిఫార్సు మేరకు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఆధారంగా తహశీల్దార్ ప్రత్యేక అనుమతులు ఇస్తారు. కానీ నిబంధనలు అన్ని తుంగలో తొక్కి, కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూములలో సైతం, చివరకు చెరువులలో శిఖం భూములలో సైతం పెద్ద పెద్ద గోతులు పెట్టి మట్టి తవ్వుతున్నారు. ప్రభుత్వ భూముల్లో ఎక్కడ తవ్వకాలు జరిపినా హెక్టార్‌కు రెవిన్యూ శాఖకు రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి కానీ ఇవేమీ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతూ యథేచ్ఛగా చెరువుల్లో మట్టి తరలిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అండతోనే దందా మట్టి తరలిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ప్రకృతి సంపద కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

నిఘా పెడతాం : ఇరిగేషన్ డిఈ కుమారస్వామి, ఇనుగుర్తి ఇన్చార్జ్ తహసీల్దార్ దామోదర్

అక్రమంగా మట్టి తరలిస్తున్నట్టు మా దృష్టికి రాలేదు. అలాంటిదే ఏమన్నా జరిగితే ప్రత్యేక నిఘా పెడతాం. అక్రమంగా మట్టి తరలించే వెహికిల్ ఓనర్, డ్రైవర్ల పైన చట్టపరమైన చర్యలు నమోదు చేస్తాం. చెరువులో మట్టి తరలింపునకు మేము ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదు.

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై నివేదికలు అందజేయాలి

- జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్

నవతెలంగాణ-మహబూబాబాద్



పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ అసిస్టెంట్ ఎన్నికల అధికారులు ఎన్నికల నివేదికలను తయారుచేసి పంపించాలని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు పాటిస్తూ హోం ఓటింగ్ సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 పార్లమెంట్ నియోజక వర్గాలలో 1397ఓటర్లకు రేపటి నుండి హోం ఓటింగ్ నిర్వహించుటకు కార్యాచరణ పూర్తయిందని అన్నారు. మొత్తం 106 రూట్స్‌తో 105 టీమ్‌లతో ఓటింగ్ నిర్వహనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి బాలరాజు, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితురులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రావిరాల గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, కృష్ణ అన్నారు. శనివారం ఆగ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి బలరాం నాయక్ గెలుపుకు కృషి చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కి భారీ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల కృష్ణ, కత్తుల ఏకాంతం, రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

సాధారణ కాన్పులను పెంచాలి : డీఎంహెచ్‌వో కళావతి బాయి

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ హాస్పిటల్‌లో సాధారణ కాన్పులను మరింతగా పెంచాలని డియం అండ్ హెచ్‌వో బి.కళావతి బాయిఅన్నారు. మండలంలోని ముల్కనూరు పిహెచ్‌సి, మండల కేంద్రంలోని సిహెచ్‌సి హాస్పిటల్‌లను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని జాతీయ కార్యక్రమాలలో 100 శాతం కార్యక్రమాలు సాధించాలని లేనిపక్షంలో సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వడదెబ్బకు గురైన వారికి సరిపడా మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఫార్మసీ, ల్యాబ్‌లను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. మండల కేంద్రంలో సాయి, జాగృతి, అశోక్ క్లినిక్, హర్ష ల్యాబ్‌ను పరిశీలించి ప్రభుత్వ నిబంధనలను అనుసరించి క్లినిక్‌లలో ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని నిబంధనలు ఉల్లంఘించి పరిమితికి మించిన వైద్యంచేస్తే చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హర్ష డయాగ్నోస్టిక్ సెంటర్ నడిపేందుకు వెంటనే అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పృధ్వి, హన్మంతరావు, సత్యనారాయణ, సిబ్బంది శ్రీదేవి,హెచ్.వీ పద్మ, రమా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అన్ని రంగాలుగా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏదేళ్ల యాదవ రెడ్డి, గుగులోతు బాలాజీ నాయక్, నాయిని సత్యపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు, కాసం లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని పార్వతమ్మ గూడెం, నైనాల, రత్తిరాంతండ, నల్లగుట్ట తండా గ్రామంలో మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆ గ్రామ కార్యకర్తలతో కలిసి ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలని శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ నాయకులు పేదల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం పేదలసమస్య మీద కూడా ఎక్కడ మాట్లాడిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలన్నిటిని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, ఎల్లారెడ్డి, జాగిరి యాకసైలు, భాస్కర్, దేవేందర్, వెంకన్న, సురేష్, తోట యాకయ్య, ఏర్పుల మహేందర్, పట్నంశెట్టి నాగరాజు, కుమ్మరికుంట్ల మౌనేందర్, ఆ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేసవిలో ఆయిల్ ఫామ్ తోటలను కాపాడు కోవాలి

- జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి మరియన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

ఈ వేసవి కాలంలో ఆయిల్ ఫామ్ తోటలను రైతులు కాపాడుకోవాలని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మండల కేంద్రంలో శనివారం మహబూబాబాద్, నెల్లికుదురు,తొర్రూరు మండలంలో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలను ఆ శాఖ అధికారి సిహెచ్.రాకేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ నర్సరీలలో, తోటలలో వేసవి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్‌మ్యాన్యుర్ (పచ్చి రొట్ట ఎరువులు),అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం గురించి, పూగుత్తులు తొలగింపు వంటి పలు సాంకేతిక సలహాలు సూచనలు చేశారు. అలాగే నూతన రైతులు పంట మార్పిడి చేసి, మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు,మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు రాములు, ప్రశాంత్, రైతులు నరసింహ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం



అకాలంగా వచ్చిన గాలి, దుమారం, ఉరుములు మెరుపులలో పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పిడుగుపాటుకు గురై పొడుగు సుమంత్ (28) మృతి చెందినట్లు తెలిపారు.

కారు, బైక్ ఢీ - ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-దంతాలపల్లి



కారు, బైక్ ఢీకొనగా ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని రామంజపురం స్టేజి సమీపంలో శనివారం చోటుచేసుకుంది.స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రామంజపురం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి లింగారెడ్డి తన ఇంటి నుండి వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు వెళుతుండగా సూర్యాపేట నుంచి మరిపెడకు వెళుతున్న కారు ద్విచక్ర వాహనంపై వెళుతున్న అక్కిరెడ్డి లింగారెడ్డిను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కిరెడ్డి లింగారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా స్థానికులు, కుటుంబ సభ్యులు, తొర్రూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని రాయికుంట పరిధిలోని వరదయ్య పోడు ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధి కూలీల పని ప్రదేశాలలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఆదివాసీలు గిరిజన తెగలు సాధించుకున్న హక్కుల చట్టాలను, సవరణల పేరుతో కాలరాశి వేయడానికే, హిందుత్వం పేరుతో మోదీ సర్కార్ మతోన్మాద ఫాసిస్టు పాలనను కొనసాగిస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపు నిచ్చారు. సిపిఎంఎల్ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణ కుండ గుర్తునే గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, మైదాన కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, యాతం రమణారెడ్డి, వంగూరి వెంకన్న, గణేష్, మాజీ సర్పంచ్ బంగారి రాజేశ్వరి,కుంజ నర్సమ్మ, యాతం భారతమ్మ, లక్ష్మి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆదాపై చైతన్యం కల్పించాలి

- డివిజినల్ ఇంజనీర్ పి.విజయ్ కుమార్

నవతెలంగాణ-గూడూరు

విద్యుత్తును ఆదా చేయడంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పి.విజయకుమార్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో కన్యకా పరమేశ్వరీ ఫంక్షన్ హాల్‌లో గూడూరు సబ్ డివిజన్ సిబ్బందితో గూడూరు ఏడిఏ కే.కవిత ఆధ్వర్యంలో విద్యుత్తు భద్రత వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఈ విజయ్ కుమార్ విద్యుత్ భద్రతపై సిబ్బందికి అవగాహన కల్పించారు. సిబ్బంది తమ పనులలో భాధ్యత వ్యవహరించాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులు సర్వీస్ వైర్‌లు, మోటార్‌లు ఇతర పరికరాలు నాణ్యమైనవి వాడేలా ప్రోత్సహించాలన్నారు. రైతులు విధిగా మోటర్‌లను ఎర్త్ చేయాలన్నారు. అనంతరం భద్రత, పొదుపు పోస్టర్ ఆవిష్కరణ ఆవిష్కరించారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు ప్రణీత్, అమ్ములు, సురేష్ సబ్ ఇంజనీర్‌లు ప్రవీణ్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విద్యుత్ వారోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం సబ్ డివిజన్లో విద్యుత్ భద్రత పొదుపు వారోత్సవాలు వాల్ పోస్టర్‌ను జనగాం నరేష్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం భద్రత సూత్రాలు అందరూ పాటించాలని భద్రత పాటించకపోవడం వలన జరిగే ఆనర్ధాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఈ పి.విజయ్ కుమార్, ఏడీఈ శ్రీనివాసులు, ఏఈలు రాజు, శశిధర్, సబ్ ఇంజనీర్ కరుణాకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


నెల్లుట్ల శివారులో గుర్తుతెలియని శవం లభ్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామ శివారులో దీకొండ రాజు వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని శవం శనివారం లభ్యమైనట్లు ఎస్ఐ రాజుతెలిపారు. సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య గల గుర్తుతెలియని పురుషుని మృతదేహం పూర్తిగా ఎండిపోయినట్టు బిగుసుకుపోయి నలుపు రంగులో ఉందని, నలుపు రంగు ప్యాంటు, సన్నని తెలుపు నలుపు గీతల గల చొక్కా ధరించి ఉన్నట్లు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కావ్యకి మద్దతుగా బీసీ సునామీ పార్టీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకి మద్దతుగా వెనుక బడిన తరగతుల సునామీ పార్టీ మద్దతుగా నిలిచి గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని తమ పార్టీ మద్దతిస్తుందని వెనుకబడిన తరగతుల పార్టీ బీసీ సునామి పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పంజాల యాకేందర్ గౌడ్ తెలిపారు. శనివారం పార్లమెంట్ ప్రచార కార్యాలయంలో కడియం కావ్యకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు నియోజకవర్గాల్లో మా కేడర్ అంతా కడియం కావ్య భారీ మెజార్టీతో గెలిపించుటకు మేమంతా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల చిన్న వెంకన్న, రౌతు శ్రీనివాస్, వేల్పుల పెద్ద వెంకన్న, బొమ్మెర ఎల్లగౌడ్, బొమ్మెర రాజు, బూరుగు రాజు, సాయన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తుంగ స్రవంతి భర్త తుంగ నాగరాజ్, దాసరి పరుశరాములు ఇటీవల మృతి చెందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే రాజయ్య వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్టు వద్ద మహదేవపూర్ సిఐ రాజేశ్వరావు ఆధ్వర్యంలో శనివారం సా యంత్రం ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ఉండ డంతో పాటు ప్రతిరోజు రాత్రి పగలు తేడా లేకుండా రాకపోకలు కొనసాగించడంతో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు, కార్లు బస్సుల్లో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై భవానిసేన్, ఏఎస్సై రాజేశం, సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో డీఎస్పీ పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పలు సమస్య ఆత్మక పోలింగ్ ఉ కేంద్రాలను శనివారం ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ పరిశీలించారు. స్థానిక సీఐ శంకర్, ఎస్ఐ ఏ కమలాకర్ తో కలిసి మండలంలోని రంగా పూర్, ముత్తాపూర్, ప్రాజెక్టు నగర్, చల్వాయి, పసర వంటి మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీ లించడం జరిగింది. పోలింగ్ కేంద్రాల పరిశీలన అనంతరం గతంలో జరిగిన పోలింగ్ విధానాన్ని అడిగి తెలుసుకుని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బతో బొట్ల పోషాలు మృతి

బాధిత కుటుంబానికి తక్షణమే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-రేగొండ



వడదెబ్బతో మృతి చెందిన బొట్ల పోషాలు కుటుంబానికి ప్రభుత్వం రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం రేగొండ మండలం చిన్నకోడెపాక గ్రామానికి చెందిన బొట్ల పోషాలు వడదెబ్బతో మృతి చెందగా ఎండీ అబ్బాస్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, తదితరులు శుక్రవారం మృతుడి స్వగృహానికి చేరుకుని పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ కుటుంబ పెద్ద పోషాలు వడదెబ్బకు గురై మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడిందని, వెంటనే ప్రభుత్వం స్పందించి పోషాలు కుటుంబానికి తక్షణమే రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి వాసుదేవ్‌రెడ్డి, ఎం చుక్కయ్య, రాగుల రమేష్, గొడుగు వెంకట్, వెలిశెట్టి రాజయ్య, సకినాల మల్లయ్య, ఆతుకూరి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు, రాజేందర్, కోకిల చంద్రమౌళి పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలను చిత్తుగా ఓడించాలి

వామపక్ష పార్టీల పిలుపు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మత తత్వ పార్టీలను చిత్తుగా ఓడించి లౌకికవాద పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని వామపక్ష నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం,సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు బండి సాయిలు, రాజమల్లు మాట్లాడారు. పదేండ్లు పరిపాలించిన మోదీ దేశానికి చేసిందేమీ లేదని, తెలంగాణాలో ఒక్క యూనివర్సిటీ కూడా తీసుకరాలేదని విమర్శించారు. యువతకు 20కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీలను మోడీ అమలు చేయలేదని,పేద ప్రజలలకు జీరో అకౌంట్‌లో పదిహేను లక్షల రుపాయలను జమ చేస్తామన్నా మాటలు నీటి మూటలుగానే మిగిలాయాని వారు ఏద్దేవా చేశారు. కుల మతాలను రెచ్చగొట్టి వేరు చేసేందుకు బిజేపి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ వారి మెప్పు కోసం సామాన్య ప్రజల నడ్డి విరిసేవిదంగా సంస్కరణలు తీసుకవచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఈ ఎన్నికల్లో గద్దె దించాలని కోరారు. మతం పేరుతో ఎన్నికల్లో లబ్ది పొందేలా మరోసారి గద్దె నెక్కెందుకే మోదీ ప్రయత్నాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మతం పేరుతో మోదీ దేశాన్ని విభజించి పాలించడానికి ప్రయత్నం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో లౌకికవాదం తీసుకరావాలనే 26పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడిందని,పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలని వారు పిలుపు నిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శులు బందు సాయిలు, రాజ్ కుమార్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ బ్లాక్ అధ్యక్షుడు కోట రాజబాబు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాసరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కటకం అశోక్, ఎంపీపీ బన్సోడ రాణి బాయ్, జడ్పిటిసి గూడాల అరుణ, పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు, శ్రీనివాస్‌రెడ్డి, పొలం రాజేంద్ర శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు అన్నారు. శనివారం గోరికొత్తపల్లి మండలంలోని గోరికొత్తపల్లి, సుల్తాన్పూర్ జగ్గయ్యపేట గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. కావ్య గెలుపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి 50మంది ఓటర్లకు ఒక ప్రతినిధి ఉండి ఓటు వేసేంతవరకు బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామంలోని నాయకులంతా కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ చేస్తున్న అరాచక పాలన గూర్చి గ్రామాలలో ప్రజలకు చెప్పాలన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి జనదన ఖాతాలలో ప్రతి వ్యక్తికి లక్ష రూపాయల చొప్పున జమ చేస్తానన్న మోడీ ఒక్క అనా పైస కూడా వెయ్యలేదు అన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థల అభివద్ధి కోసమే తప్ప ఆదాని, అంబానీ లాంటి కుబేరుల ఖాతాలు నిండాయి తప్ప సామాన్యుడికి ఒరిగిందేమీ లేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజా సంక్షేమం దిశగా పాలన ఉండేది అన్నారు, ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల మీద నడిచే పార్టీ అని అన్నారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ జోడోయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వాలను ఎండగడుతూ ప్రజా సమస్యల మీద కొట్లాడే దమ్మున్న నాయకుడు రాహుల్ గాంధీనని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని రాహుల్ గాంధీగారిని ప్రధానిని చేసే దిశగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి విజయముత్యం, పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, కాంగ్రెస్ నాయకులు నాయినేని సంపత్ రావు, గుటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, పున్నం రవి, పోనుగోటి వీరబ్రహ్మం, లెంకలపల్లి రవి, కాశెట్టి రాజయ్య, మటిక సంతోష్, అశోక్ రెడ్డి, పాత పెళ్లి సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలి

ఈవీఎం కమిషనింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. మే 5వ తేదీ నుండి 8వరకు జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియపై సెక్టార్ అధికారులు, ఈవిఎం కమిషనింగ్ అధికారులతో శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను రెండు కేటగిరీలుగా విభజించడం జరిగిందని మన జిల్లాలో పని చేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగులు, తమ సొంత జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సోమవారం ప్రత్యేక సెలవు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వారిచ్చిన ఆప్షన్ ప్రకారం జిల్లాలో ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2245 మంది ఉద్యోగులు మన జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 4 రూములు ఏర్పాటు చేయగా 1 నుండి 3 వరకు (వరంగల్-15) నియోజక వర్గానికి చెందిన ఓటర్లు, మిగిలిన 4 వ నంబర్ గదిని ఇతర జిల్లాల నియోజక వర్గంలకు సంబంధించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు వినియోగానికి ఏర్పాట్లు ఆయన తెలిపారు. ఫార్మాట్ 3 ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల రూం నంబర్, నియోజకవర్గ నంబర్, క్రమ సంఖ్య వివరాల స్లిప్ అందచేయాలని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మాస్టర్ డేటాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఓటర్లు ఎన్నికల సంఘం 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఫారాలలో సమాచారాన్ని పూర్తి చేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహణ సమాచారం రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని అన్నారు. ఉదయం 8.30 గంటలకు విధులకు హాజరు కావాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియను వీడియో గ్రఫి చేయాలన్నారు. ఏరోజుకారోజు పోలైన ఓట్ల సంఖ్యను రాజకీయ పార్టీల నేతల సమక్షంలో దవీకరించాలనీ పోలింగ్ కేంద్రం వద్ద టెంట్, త్రాగు నీరు, ఫ్యాన్ లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈవియం కమిషనింగ్ చేసేటప్పుడు ప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. ఈవియం కమిషనింగ్ చేసే పద్ధతిని పి.పి.టి ద్వారా సెక్టార్ అధికారులకు వివరించారు. అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. వరంగల్ -15 పార్లమెంట్ స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బి.యులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, బిహెచ్ఈఎల్ ఇంజనీర్ల పర్యవేక్షణలో అభ్యర్థుల గుర్తులు అప్ లోడ్ చేస్తారని అన్నారు. 30 సెక్టార్లుగా విభజించి కమిషమింగ్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈవిఎం యంత్రాల కమిషనింగ్ చేసే సమయంలో ఈవిఎం వివిప్యాట్ నెంబర్లను నిశితంగా పరిశీలించాలని, యంత్రాలను కమిషన్ చేసి సీల్ వేయు సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మంగిలాల్, సెక్టార్ అధికారులు, కమిషమింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం కమిషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

ఎలాంటి పొరపాట్లు రాకుండా ఈవీఎంల కమిషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కష్ణ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నుండి కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించనున్న కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు కమిషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావివ్వకుండా కమిషన్ ప్రక్రియ జరగాలన్నారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి అభ్యర్థి గుర్తును ఈవీఎం మిషన్‌లో ఉండేలా చూసుకోవాలని, మూడు ఈవిఎం మిషన్ల 3 ఏర్పాటు చేయడం జరుగుతున్నందున సీరియల్ నెంబర్ తప్పకుండా ప్రచురించాలన్నారు. ఈవీఎం కమిషన్ తర్వాత నిశితంగా పరిశీలించి సీల్ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్.ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అత్యవసరం అయితేనే బయటికి రావాలని ఎండల తీవ్రతను అధిగమించడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని అంబెద్కర్ సెంటర్లో ఏర్పాటు చసిన చలివేంద్రాన్ని జడ్జి ప్రారంభించి మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం, వారి దాహాన్ని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఎండల యొక్క తీవ్రత విపరీతంగా ఉందని, ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్ర రావు , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ, అధ్యక్షులు పోచన్న, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ముగ్గురుపై కేసులు నమోదు

20 లీటర్ల సారా స్వాధీనం

2,600 లీటర్ల బెల్లం పానకం ధ్వసం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారీ, జోరుగా అమ్మకాలు విస్తతంగా సాగుతున్నాయనే సమాచారం మేరకు భూపాలపల్లి, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు, కాటారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దుబ్బపేట, అద్వాలపల్లి గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై విస్తతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు గుడుంబా నిర్వాహకులపై కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నట్టు కాటారం ఎక్సైజ్ ఎస్ఐ టి.నరేందర్ పేర్కొన్నారు. గుడుంబా స్థావరాల్లో 20లీటర్ల నాటుసారా, 2,600 లీటర్ల నల్లబెల్లం, చక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లుగా తెలిపారు. గుడుంబా తయారు చేసిన,అమ్మకాలు జరిపిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు వెంకట్ రాజు,కొటేశ్వర్, రామకష్ణ పాల్గొన్నారు.



యువత ఎన్నికల్లో కీలకపాత్ర పోషించాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

యువత జాతీయ సమగ్రత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం రావి నారాయణరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేముల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ.. నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పోరాడాలని, ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాల్లో అగ్రభాగాన నిలుస్తుందన్నారు. నేటి పాలకులు స్వార్థ రాజకీయాల కోసం యువతను చెడు మార్గంలో పయనించేలా చేస్తున్నారని, సమాజ బాధ్యతను నేర్పకుండా సమాజ అభివద్ధి సాధించలేమన్నారు. ఈ తరుణంలోనే ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా పౌరులందరికి సమాన విద్య, వైద్యం అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే నినాదంతో ఉద్యమిస్తున్నామని తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మతోన్మాదం హెచ్చుమీరిందని, ఈ విధానాలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కాషాయ భావజాల విధానాలను పోకడలను ప్రజలపై రుద్దడానికి తీవ్ర దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ చర్యలు శాస్త్రీయ దక్పథం కలిగిన భారత పౌరులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో కూడా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని అదేవిధంగా రాజ్యాంగాన్ని కాపాడాలని విద్యార్థులకు యువకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, మాజీ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ ఏఐవైఎఫ్ నాయకులు తిరుపతి, భగత్, మహేందర్, రమేష్ చారి, కౌశిక్, గడ్డం స్వరూప, సుమలత, వసంత,రక్షిత,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

సంక్షేమ భవన్ లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన

నవతెలంగాణ-ములుగు

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు. పీఓలు, ఏపీఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర విధులు నిర్వర్తించే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది జిల్లాలో ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న మొత్తం 2364 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకు నేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎలక్షన్ కమిషన్ నుండి రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ రావడం జరుగుతుందని తెలియజేశారు. 7 టేబుల్స్ ద్వారా 16 పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన సిబ్బంది విధి గా ఓటు హక్కును వినియోగించు కోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి డి ఓ రామకష్ణ, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్‌ప్రకాష్ పాల్గొన్నారు.



సఖి వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించిన జడ్జి

నవతెలంగాణ-ములుగు

జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో శనివారం సఖి వన్ స్టాప్ సెంటర్‌ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్ సందర్శించారు. సఖి సెంటర్‌లో ఉన్న సౌకార్యల, వసతుల గురించి తెలుసుకున్నారు. బాల రక్ష భవన్ ద్వారా జిల్లాలో నడుస్తున్న జిల్లా బాలల పరిరక్షణ కార్యాలయం, చైల్డ్ హెల్ప్ లైన్, బాలల సంక్షేమ సమితి కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రంలో బాధిత మహిళలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోన్నారు. బాలల సంక్షేమ సమితిలో బాలలకు అందుతున్న సేవలు, జిల్లాలో బాలలకు ఉన్నటువంటి సమస్యలు, వస్తున్న కేసుల వివరాల గురించి తెలుసుకోన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్,మేకల మహేందర్,డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్, బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్, రాచర్ల రాజకుమార్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్య, డిసిపియు సిబ్బంది లీగల్ ప్రొబిషన్ ఆఫీసర్, డి సంజీవ్, కష్ణవేణి, సుమన్, రాజు, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

బలరాంనాయక్ తల్లి మృతి పట్ల సీతక్క దిగ్భ్రాంతి

ములుగు : మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి లక్ష్మి బాయి (100) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం 2:45 నిమిషాలకు వరంగల్ అరవింద హాస్పిటల్ లో తుది శ్వాస విడువగా వారి మతి పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

ముగిసిన సడాలమ్మ జాతర

నవతెలంగాణ -తాడ్వాయి

అంగరంగ వైభవంగా సాగిన శ్రీ కారుకొండ సడలమ్మ జాతర భూపతిపూర్- అన్నారం శనివారంతో జాతర ముగిసింది. 11 రోజులు జరిగిన కారుకొండ సడలమ్మ జాతర కారుకొండ సడలమ్మ దేవతలు వన ప్రవేశం చేయడంతో ఆఖరి ఘట్టం ముగిసింది.. చివరి రోజు కూడా భక్తులు భారీగానే తరలివచ్చారు. చివరి రోజున కూడా చాలామంది ప్రముఖులు కారుకొండ సడలమను దర్శించుకున్నారు. భక్తులు రోడ్ల పైన కూర్చుని ఉండగా వారిపై నుండి కారుకొండ సడలమ్మ వనదేవత నడుచుకుంటా వెళ్తే వారికి మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఆదివాసి పూజారులు వాయిద్యాలతో ఆదివాసి సాంప్రదాయం ప్రకారం ఆదివాసి సంప్రదాయాలతో వన ప్రవేశం చేయించారు. పూజారులు ఎట్టి కష్టారావు, ఎట్టి మహేష్, భుజంగారావు, వెంకన్న, మల్లయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదర్శ యూత్ అధ్యక్షులు పాయం కళ్యాణ్, తాటి నవీన్, ఎట్టి నవీన్, దాట్ల నవీన్ జాతర క్రీడలు వీరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.



బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నోడల్ అధికారి స్వర్ణ లత లెనిన

నవతెలంగాణ ఏటూరు నాగారం ఐటీడీఏ

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలని స్వీప్ పిడబ్ల్యుడి అధికారి స్వర్ణ లత లెనిన అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం స్వీప్ ఓటర్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృయవద్ధులు ట్రాన్స్ జెండర్లకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ సిడిపిఓ హేమలత స్వీప్ నోడల్ అధికారి పొన్నం సంతోష్ మాణిక్యరావు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆఫీస్ బీఎల్వోలు పాల్గొన్నారు.





గడ్డం వంశీ గెలుపునకు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విస్తతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఉపాధి కూలీలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉపాది కూలీలకు రోజు కూలి రూ.400, పని దినాలు పెరుగుతాయని తెలిపారు. వంశీ గెలుపుతో యువతకు ఉద్యోగ,ఉపాది అవకాశాలు పెరుగుతాయని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఇస్నపు రవి, ఎంపిటిసి ప్రకాస్ రావు, మాజీ జెడ్పిటిసి రాజమ్మ,సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, డివిజన్ యూత్ నాయకుడు రాహుల్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ఎస్సిసెల్ అధ్యక్షుడు మంథని రాజ సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాదేవ్‌పూర్ : మహాదేవపూర్ మండలంలోని కన్నెపల్లి, బీరా సాగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నాయకులు ముమ్మర ప్రచారం చేస్తూ గడ్డం వంశీకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపీపీ రాణి బాయి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, మాజీ సర్పంచ్ శోభ, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బందెల సత్యమ్మ,మైనార్టీ బ్లాక్ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ములుకల శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ జిల్లా సెక్రటరీ గాయస్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.మహాదేవపూర్ మండలం ఎన్మాపల్లి గ్రామం ఇంటింటికి తిరుగుతూ గడ్డం వంశీకృష్ణ గెలుపునకు ముమ్మరం ప్రచారం చేశారు. బొమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల ఉపాధ్యక్షులు ఓడేటి లచ్చిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పుప్పిరెడ్డి వెంకటరెడ్డి, మడక చిన్నబాపు శివరాపు, నారాయణ, మడక వెంకటరెడ్డి శనిగరం రాజిరెడ్డి, మల్లేష్, జూపక రమేష్, మేకల వెంకటి, రాజేందర్, తిరుపతి, గోసిక తిరుపతి, భాస్కర్, సాంబరాజు, నగేష్, పవన్ కళ్యాణ్ పథ్వి పాల్గొన్నారు.



ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూరు, బసవరాజు పల్లి, జంగుపల్లి, గొల్లపల్లి, ధర్మారావుపేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు డాక్టర్ సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాల కాంగ్రెస్ పార్టీకి ఒక చెంపపెట్టు కావాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త తానే అభ్యర్థి అనుకుని ప్రచారం చేయాలన్నారు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే, ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కాకముందే ప్రజలు మాకు వ్యతిరేకంగా ఓటు వేశారని, తెలిపారు ఇచ్చిన హామీలు నెరవేర్చుకున్న ప్రభుత్వం సరిగ్గా పనిచేయకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వాళ్లకి భయం కలగాలంటే బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మెడలు వంచి అమలు చేసేలా ప్రజల సమస్యలపై పోరాడేలా ప్రజల పక్షాన తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు ఈ గెలుపు అవసరమని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి డాక్టర్ సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి డాక్టర్ సుధీర్ కుమార్ గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



టీపీజేఏసీ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మే 2నుంచి మే11 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం కాటారంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపిజెఏసి) ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, తెలంగాణ ప్రజాఫ్రంట్ కో కన్వీనర్ రమాదేవి మాట్లాడారు. "ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికలలో ప్రచారంలోకి తీసుకురాకుండా, బీజేపీ నాయకులు, ముఖ్యంగా దేశ ప్రధాని మోడీ ముస్లింలు, మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ, చర్చను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. "గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని, నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు నిత్య జీవిత సమస్యలతో పోరాడుతున్నారని, కానీ వీటిని పట్టించుకోకుండా, మతం, దేవుడు, ముస్లిం ప్రజలపై విద్వేషం పునాదిగా మోడీ ప్రచారం సాగిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్, దయ్యం పోచయ్య వావిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

మండల సభలో ఎమ్మెల్యే ఆగ్రహం

నవతెలంగాణ-రేగొండ

అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యలను పరిష్కరించి మండల అభివద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టెండర్లు అయిన తర్వాత చెరువు పనులు ఎందుకు ప్రారంభించడం లేదని ఐబీ అధికారులపై ఎమ్మెల్యే గండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని చిన్నకోడపాక పెద్ద చెరువు, రేపాక పెద్ద చెరువు, మడతపల్లి పెద్ద చెరువుల మరమ్మత్తుల కోసం ఎలక్షన్ అధికారులతో ప్రత్యేక పర్మిషన్ తీసుకొని టెండర్లు పూర్తి చేశామని వెంటనే పనులు చేపట్టకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయించాలని సూచించారు. మండలంలో కొన్ని గ్రామాల్లో తాగునీరు సరిపోవడం లేదని సభ్యులు తెలపగా వెంటనే బోర్లు మంజూరు చేయించి వేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సిసి రోడ్డు నిర్మాణాలు పూర్తిచేసిన ఎందుకు బిల్లును ఇప్పించడం లేదా అని పంచాయతీ అధికారులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ హిమ బిందుతో మాట్లాడుతూ ఎండ తీవ్రత బాగా ఉందని ప్రజలకు అందుబాటులో ఉండి వడదెబ్బ తగలకుండా చూడాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఎంతో మంచి వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ బిల్డింగుల్లో నడుస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలతో పాటు, కేంద్రీయ విద్యాలయం, మహిళా డిగ్రీ కళాశాల భవనాలు నిర్మించేందుకు మైలారం గుట్టల వద్ద 250 ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడి మైలారం గుట్టలను ఎడ్యుకేషన్ హబ్బుగా మారుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 250 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. డిఎంఎఫ్టి నిధులతో, ప్లేట్లెట్ కౌంట్ చేసే మిషన్ తో పాటు, స్కానింగ్ మిషన్‌ని కొనుగోలు చేశామని తెలిపారు. విద్యా, వైద్య రంగాలను అభివద్ధి చేసేందుకు నా వంతు కషి చేస్తానని అన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే నా లక్ష్యం అని గుర్తు చేశారు. సరిగా పనిచేయని అధికారులకు శంకరామాన్యాలకు పంపిస్తానని హెచ్చరించారు. పనిచేయడం ఇష్టం లేకపోతే ఇక్కడి నుండి వెళ్లిపోవచ్చు అని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సాయిని విజయ, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఎంపీగా బలరాంనాయక్‌ను గెలిపించాలి

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ-ములుగు

మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం కన్నాయిగూడెం మండలం సింగారంలో చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ శనివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో దేశంలో మతోన్మాద పార్టీ బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి రిజిజర్వేషన్లు రద్దు చేస్తామని అనడం చాలా సిగ్గుచేటని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగ మారుస్తారని ఆయన అన్నారు. అందుకే బిజెపిని గద్దె దించాలని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. ప్రచారంలో నాయకులు స్వరూప రాణి, గుండమీది వెంకటేశ్వర్లు, సాంబయ్య, విక్రమ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ వెంకటాపూర్ మండల ఎన్నికల ఇంచార్జీ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వెంకటాపూర్ గ్రామంతో పాటు ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి రాజేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలసి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడారు...ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కషి చేస్తుందని అన్నారు.ఈ ప్రచారంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మిల్కూరి ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చేన్నోజు సూర్యనారాయణ, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, గ్రామకమిటి అధ్యక్షులు చెన్నోజు శ్రీను, బోయిని సుధాకర్, నాయకులు జంగిలి రవి, మెంతుల వంశీ, మధు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని బీరెల్లి, కాటాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు మహబూబాబాద్(మానుకోట) ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ కు అందరూ ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తత ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి అన్ని రకాలుగా మేలు జరుగుతుందని ఇల్లు ఇల్లు తిరిగి గడపగడపకు విస్తత ప్రచారం నిర్వహించారు. నార్లాపూర్ గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బలరాం నాయక్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మండల ఇన్చార్జి కొంపల్లి



శ్రీనివాస్ రెడ్డి, బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లెం సాంబశివరావు,జాజ శివ, పాలకుర్తి మధు, పులి నరసయ్య గౌడ్, ముజాఫర్ హుస్సేన్, మేడిశెట్టి ఆనందం, పులి రవి, పల్నాటి సత్యం, మర్రి నరేష్, కూర రాజు, రామారావు, తండాల శ్రీను, మొక్క శ్రీను, తాలూకా సంపత్, తోలెం కష్ణ మొదలగు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిస్తేనే రాజ్యాంగానికి రక్షణ

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి అధికారంలో వస్తేనే రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు రక్షణ ఉంటుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా రామచంద్రపురం గ్రామంలో కేయు జేఏసీ నాయకులు భూక్యా రమేష్ నాయక్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో వినోద్ లోక్ నాయక్ మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నియంతత్వ పాలనతో మతతత్వ గొడవలను ప్రోత్సహించి మనుషుల మధ్య కులం, మతం అనే విభేదాలను తీసుకొచ్చి విభజించి పాలించే విధంగా రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు ఎత్తివేసేలా, రాజ్యాంగాన్ని మార్చేలా ప్రయత్నిస్తున్నని వినోద్ లోక్ నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు భూక్య తిరుపతి నాయక్, బానోత్ సునీల్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు ముల రవీందర్ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి సాదం సాంబయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రంజిత్, మాజీ సర్పంచులు దొంతి ప్రతాప్ రెడ్డి,భూక్యా రాజు నాయక్,జిల్లా కిసాన్ సెల్ నాయకులు కరివెర రాజిరెడ్డి,వెంకన్న నాయక్, రవి రాథోడ్,నాగరాజు,యువజన కాంగ్రెస్ నాయకులు స్వామి, గూడూరు యాకూబ్ రెడ్డి, గూడూరు వీరా రెడ్డి, జనార్దన్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ ఎస్సైగా పవన్‌కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా శనివారం సాయంత్రం కే పవన్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ ఇటీవల పోలీసుస్టేషన్‌లో జెడ్పీటీసీ భర్త భర్త శ్రీనివాస్ యోగాలో భాగంగా డ్యాన్స్ చేయడంతో ఎస్పీ విచారణ చేపట్టి ఎస్సైని విఆర్‌ఓ పంపగాహెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. భూపాలపల్లిటౌన్‌లో పని చేస్తున్న పవన్ కుమార్ మహాదేవపూర్ నూతన ఎస్సైగా శనివారం మహదేవ్పూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టారు.

రాజ్యాంగ రక్షణ దీక్షలో పాల్గొన్న దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణ దీక్షలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్‌కు పూలమాల వేసి దీక్ష ప్రారంభించినట్లుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్ తెలిపారు.

కాళేశ్వరంలో చేనేత కమిషనర్ పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర చేనేత కమిషనర్ అలగు వర్షిణి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆమెకు అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం చేశారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు నగేష్‌శర్మ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిచెర్లలో హోం ఓటింగ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నడవలేని 85 ఏళ్లు పైబడిన వద్ధులు, వికలాంగుల కోసం మండల కేంద్రమైన తాడిచెర్లలో శనివారం హోం ఓటింగ్ నిర్వహించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు వద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం కల్పించాలని కోరుతూ ఏడుగురు పోస్టల్ ఓటింగ్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల అధికారులుగా రవిందర్‌రెడ్డి, రాజశేఖర్, స్వరూప, కుమారస్వామి, అన్నపూర్ణ, అజ్మత అలీ పాల్గొన్నారు.

సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్‌రెడ్డిపై వేటు.?

సహకార చట్టానికి విరుద్ధంగా వ్యాపారం చేసినందుకేనా.?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్ రెడ్డి పిఏసిఎస్‌లో ఒక సభ్యుడై ఉండి, సొసైటీ ఆదాయానికి గండి కొట్టేలా సహకార చట్టానికి విరుద్ధంగా ప్రయివేటు ఎరువుల, విత్తనాల వ్యాపారం చేస్తున్నందుకు డిసిఓ వేటు వేసినట్లుగా తెలుస్తోంది.పిఏసీఎస్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసినప్పుడు సొసైటీ ఆదాయం పెంచడానికి, అభివద్ధికి కషి చేస్తాము,రైతులకు సొసైటీ ద్వారా ఎరువులు,విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచుతామని ప్రతిజ్ఞ చేసిన విషయం విదితమే. అయితే రమేష్ రెడ్డి పిఏసిఎస్ లో ఒక సింగిల్ విండో డైరెక్టరై ఉండి సొసైటీ ఆదాయానికి గండికొట్టేలా, సహకార చట్టానికి విరుద్ధంగా కొయ్యూర్ ప్రయివేటుగా ఎరువుల,విత్తనాల వ్యాపారం చేస్తున్నట్లుగా, డిసిఎంఎస్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లుగా సొసైటీలో ఉన్న కొంతమంది సభ్యులు ఇటీవల ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. ఈ ఫిర్యాదు మేరకు భూపాలపల్లి డిసిఓ డి. శైలజ పూర్తి విచారణ చేపట్టి ఈ నెల 2న రమేష్‌రెడ్డికి సహకార సంఘం యాక్ట్ 1964 ప్రకారం వేటువేసి సస్పెన్షన్ షోకాజ్ నోటీస్ చేసినట్లుగా తెలిసింది.



ఇంటి వద్దే ఓటు వినియోగం

9మంది సద్వినియోగం

నవతెలంగాణ-తాడ్వాయి

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలో హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం నుండి ఈ నెల 6 తేదీ వరకు అధికారులు ఈ హెూం ఓటింగ్ అవకాశాన్ని కల్పించారు. 80 ఏండ్లు దాటిన వద్ధులు, 40 శాతానికి పైబడిన దివ్యాంగులు తమ ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అధికార యంత్రాంగం సైతం అవసరమైన ఏర్పాట్లు చేసింది. శుక్రవారం నార్లాపూర్‌లో దివ్యాంగురాలు దానుక శారదా దేవి ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకున్నారు. నేడు శనివారం కాటాపూర్‌కు చెందిన గంగెల్లి ముత్తమ్మ, గంట వెంకట్ రెడ్డి, మర్రి రామకష్ణ అనే ముగ్గురు, రంగాపూర్ గ్రామానికి చెందిన ఆగబోయిన ముత్తక్క, పంబాపూర్ గ్రామానికి చెందిన అర్రెం సమ్మక్క, బీరెల్లి గ్రామానికి చెందిన వంగరి రామక్క, దాయ ముత్తక్క, దామెరవాయి గ్రామానికి చెందిన లొడారి హరీష్ అనే వికలాంగుడు మొత్తం తొమ్మిది మంది, హెూమ్ ఓటింగ్ సద్వినియొగం చేసుకున్నారు. ఒక్కరు బీరెల్లి గ్రామానికి చెందిన మోటపోతుల ఆదిలక్ష్మి అనే వద్ధురాలు బంధువుల ఇళ్లకు ఊరికి వెళ్లింది. ఏడుగురు దివ్యాంగులు, ఇద్దరు వద్ధులు, మొత్తం తొమ్మిది మంది ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ పార్టీ, సెక్టార్ ఆఫీసర్ కె జితేందర్, ఏఎస్ఐ చింత నారాయణ, పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వరి, మైక్రో అబ్జర్వర్ ఎల్ సందీప్, స్థానిక బిఎల్వోలు పాల్గొన్నారు.

ఏటూరు నాగారం : ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం హెూం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మొదలైంది. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎన్నికల అధికారి హెూమ్ ఓటింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పిడబ్ల్యుడి నోడల్ అధికారి స్వర్ణలత స్థానిక సిడిపిఓ హేమలత, టీం సభ్యులు ఓ టర్ల వద్దకు చేరు కున్నారు. ఐదుగురు ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కల్పించారు. దివ్యాంగులు వయవద్ధులు అనగా 85 ఏళ్ల వయసున్న వద్ధులు పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగులకుఈ అవకాశం ఉంటుందన్నారు.12డి ఫామ్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఓటర్కు ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో టీం సభ్యులు స్థానిక పంచాయతీ కార్యదర్శి రమాదేవి బిఎల్వోలు సరోజ, లలిత కుమారి, ఎన్నికల పోలింగ్ అధికారులు అశ్విన్, లక్ష్మీనారాయణ గ్రామపంచాయతీ సిబ్బంది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న'ను గెలిపించాలి

ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్

నవతెలంగాణ-ములుగు

తీన్మార్ మల్లన్న'కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రశ్నించే గళాన్ని చట్టసభలకు పంపాలని తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ పిలుపునిచ్చారు.ములుగు జిల్లా కేంద్రములో తీన్మార్ మల్లన్న టీమ్ ముఖ్య నాయకుల సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ పాల్గొని మాట్లాడుతూ మే 27,నా జరిగే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మీ అమూల్యమైనా మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న'ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలు, రాచరిక, నియంత, కుటుంబ పాలనను నిత్యం తన క్యూ న్యూస్ వేదికగా ప్రజలను చైతన్య పరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా నిలిచి అనేకమైనా దాడులు, అరెస్టులు, అక్రమ కేసులు, వంద రోజుల పై చిలుకు జైలు జీవితం గడిపినా కూడా ఎక్కడ, ఎవరికి లొంగకుండా ఇంకా రెట్టించిన ఉత్సాహంతో ప్రజల పక్షాన గొంతెత్తు కల్వకుంట్ల కుటుంబ పాలనను అంతం చేసేవరకు వెనకడుగు వేయకుండా ధీరుడిలా పోరాటం చేసిన వ్యక్తి తీన్మార్ మల్లన్ననే అని చెప్పడంలో ఎలాంటి సందేహము లేదన్నారు. ఇలాంటి పోరాట పటిమ, ప్రశ్నించేతత్వం ఉన్న తీన్మార్ మల్లన్న'కు మీరంతా అండగా నిలిచి మీ గొంతును చట్టసభల్లో వినిపించి, మీ అభివద్ధి'యే ధ్యేయంగా పనిచేయాలంటే... రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వాదిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ గొర్రె సందీప్ సీనియర్ నాయకులు శేఖర్ నాని, దుర్గం రఘునాథ్, తరుణ్, భాస్కర్, సురేందర్, శ్రీనివాస్, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

గీతకార్మికుడికి తక్షణ సాయం అందించాలి

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ-ములుగు

తాటిచెట్టుపై నుండి పడిన పోశాల చంద్ర మౌళి గౌడ్ ను ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలనీ,టాడి కార్పొరేషన్ నుండి తక్షణ సహాయం అందించాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు.వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన కల్లు గీత కార్మికుడు పోశాల చంద్రమౌళిగౌడ్ తన విధి నిర్వహణలో ఈ నెల 1న ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవాషత్తు కాలు జారీ కింద పడగ కాలు చెయ్యి విరగడం ఛాతిలో త్రీవ్ర దెబ్బలు తగిలినాయన్నారు. ప్రస్తుతం హన్మకొండ లో చికిత్స పొందుతూన్నాడనీ చంద్రమౌళి గౌడ్ కు తక్షణమే వైద్య సహాయం కోసం ఐదు లక్షలు అందించాలని, ప్రభుత్వం స్పందించి ఎక్స్ గ్రేషియా, తాడికార్పొరేషన్ ద్వారా సహాయం అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే ఎన్నికల కమిషనర్ ను సంప్రదించి తాటి చెట్ల పై నుండి పడిన బాధితులకు ఎక్స్ గ్రేషియాలు. టాడి కార్పొరేషన్ నిధులు అందించాలని రవిగౌడ్ డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | మే 05, 2024 | www.navatelangana.com

ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా



నవతెలంగాణ-వరంగల్

ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా అన్నారు. శనివారం ఆయన వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖమ్మం ప్రధాన రహదారి నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల చెక్ పోస్ట్ ను అస్మికంగా సందర్శించి బందాలు ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ప్రలోభాలకు గురి చేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలని అన్నారు. స్టాటిక్ సర్వలేన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని కుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజక వర్గంలోని డిసితండా చెక్ పోస్టును ఆయన పరిశీలించారు.

భానుడి ప్రతాపం... నిర్మానుష్యంగా రోడ్లు



నవతెలంగాణ-ఖానాపురం

భానుడి ప్రతాపానికి మండల ప్రజలు రోడ్లపైకి రావాలంటే జంకుతున్నారు. ప్రధాన రహదారి భానుడి ప్రతాపానికి నిర్మానుష్యంగా మారింది. 42 డిగ్రీలతో సూర్యుడు ప్రతాపం చూపడంతో వీస్తున్న వేడిగాలికి ప్రజలు సుడిబడుతున్నారు. దాహార్తి తీరక చల్లని శీతల పానీయాల కోసం వెతుకుతున్నారు. గత వేసవికాలం కంటే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు వడదెబ్బ గురయ్యే అవకాశం ఉంటుందని ముందస్తుగా వైద్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదని ఎండ తీవ్రతకు అనారోగ్య పాలయ్యే అవకాశాలు ఉన్నాయని గ్రామపంచాయతీలలో సిబ్బందితో సాటింపులు కూడా వేయిస్తున్నారు. బయటికి వచ్చేవారు తప్పనిసరిగా తలకు టవల్ లేదా టోపీ ధరించాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఎండ తీవ్రతతో మండల ప్రధాన రహదారి నిర్మానుష్యంగా మారిన తీరు ప్రజలలో ఎండ తీవ్రత వలన కలిగిన భయాన్ని ఎత్తి చూపిస్తున్నది.

వడదెబ్బకు గురైన వ్యక్తికి పరామర్శ

వడదెబ్బ గురై చికిత్స అనంతరం స్వగహానికి చేరుకున్న మర్రి విజయ్ ని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు శనివారం పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విపరీతమైన ఎండలు ఉండడంతో మండల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఎన్ని పనులు ఉన్నా ఉదయం 10 గంటల లోపే ముగించుకొని ఇంటికి చేరుకోవాలని అన్నారు. డాక్టర్ల సూచనల మేరకు తగు జాగ్రత్తలు పాటించి మండల ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరారు.

గుండె పోటుతో యువకుడు మృతి



నవతెలంగాణ-ఆత్మకూరు

చిన్న వయసులోనే గుండె పోటు తో యువకుడు మతి చెందిన సంఘటన ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన నిమ్మల మధు (21) అదే గ్రామంలో ఓ పెళ్లి కార్యక్రమానికి టెంటు వేస్తునే గుండె పోటు తో ఒక్కసారిగా కుప్పకూలాడు తోటి పని వారు గమనించి హాస్పిటల్ కు తరలించె క్రమంలో మతి చెందినట్లు తేలిపారు. చెతికి అందివచ్చిన ఒకే ఒక్క కొడుకు గుండె పోటు తో మరణించడం తో ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగింది.

ప్రమాదకరంగా చెలరేగిన మంటలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రావూరు, సీత్యా తండా శివారులో శుక్రవారం రాత్రి స్థానిక రైతులు పెట్టిన మంటలు వ్యాపించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదకర పరిస్థితిలో విషయం తెలుసుకున్న ఎస్సై జి.వెంకన్న నాయక్ హుటాహుటిన బయలుదేరి వెంటనే ప్రత్యక్షంగా రంగంలోకి దిగి ఫైర్ ఇంజన్ వచ్చేలోపు ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా మంటలు ఆర్పివేశారు. ఈ సందర్భంగా ఎస్ఐని పలువురు ప్రముఖులు, స్థానికులు అభినందించారు.

టీఏఎస్ నూతన అధ్యక్షులుగా వెంకటేష్

నెక్కొండ : మండలం అలంఖానిపేట గ్రామశాఖ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గంను శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా మణిబోతుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొమ్ము మహేష్ , ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటేష్, కార్యదర్శిగా జల్లె నవీన్, ప్రధాన సలహాదారుగా దంతాల సల్మాన్, కోశాధికారిగా దంతాల ఉదయ్, క్రీడాశాఖ సౌరప్ రాజు, కార్యాచరణ కమిటీ కొమ్ము భాస్కర్, బంధు వరప్రసాద్, కొమ్ము బాబు, కొమ్ము శ్రావణ్, కొమ్ము అఖిల్, కార్యవర్గ సభ్యులుగా కొమ్ము కార్తీక్, మట్టే దిలీప్, దంతాల అశోక్, సౌరపు అనిల్ తోపాటు పలువురిని ఎన్నుకున్నారు.

డోర్ పోస్టర్ ఆవిష్కరణ

పర్వతగిరి : మండలం లోని దౌలత్ నగర్ ఎంపిటిసి పరిది లోని దౌలత్ నగర్, చేరవుకొమ్ము తండా, ఇస్లావత్ తండా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బర్ల యాకయ్య, ధరవత్ భద్రు, ఇస్లావత్ దేవేందర్ లతో కలిసి శనివారం వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ సభ్యులు డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ డోర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ కొల్లూరు వెంకటేశ్వర్లు, వీరితో పాటు నాయకులు పిండి వెంకటేశ్వర్లు మూడు బాలు మూడు రవీందర్ ధరవత్ బాలు, బానోత్ వీరన్న బానోత్ శ్రీను మున్నా తదితరులు ఉన్నారు.

ఎస్ఎస్సీ మండల టాపర్‌కు సన్మానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో కాజీపేట మండలంలో 9.7 జిపిఏ తో మండల టాపర్ గా నిలిచిన నిషాత్ బేగం, రెండవ స్థానంలో 8.7 జిపిఏ సాధించిన పి.చరణ్ తేజలను శనివారం జిహెచ్ఎస్ కాజీపేట(జాగీర్), దర్గా పాఠశాలలో హెచ్ఎం ఎన్ఎంఎం.స్వామి, స్టాఫ్ సెక్రటరీ కటుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు టి.సంతోష్ కుమారి,యం.సుమలత,బి.సతీష్ పాల్, బి.సునీత ఏ.మహేష్,ఎస్పీ. అంబాప్రసాద్, పూర్వ విద్యార్థి కవి,సాహితీవేత్త శనగరపు రాజ్ మోహన్ విద్యార్థులను సన్మానించారు. పదవ తరగతి ఫలితాల్లో 1వ, 2స్థానాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు కె.రవీందర్, అంబా ప్రసాద్‌లు రూ.7వేలు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎన్ఎంఎం.స్వామి మాట్లాడుతూ మండల టాపర్‌గా నిషాత్ బేగం 9.7 జిపిఏ తెచ్చుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇదే పట్టుదలతో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కవి సాహితీవేత్త శనిగరపు రాజ్ మోహన్ మాట్లాడుతూ హెచ్ఎం, ఉపాధ్యాయులు నిరంతరం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూ ఈ సంవత్సర పదవ తరగతి ఫలితాల్లో 9.7 జిపిఏతో పాటు 89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, పాఠశాలను కాజీపేట మండలంలో 9.7 జిపిఏ లో మొదటి స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్.కె.ఫరీద్,పి.స్వర్ణలత గారలు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి : రాపర్తి



నవతెలంగాణ-జనగామ

భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపు నిచ్చారు. శనివారం జనగామ పట్టణం పాల కేంద్రం ఏరియాలో సిపిఎం కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ బిజెపి ప్రజావ్యతిరేక బూర్జువ భూస్వామ్య పార్టీలను ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, నాయకులు ఏనుగుల కమల, ఎం.రాములు, రాణి, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన సిద్దోజు బ్రహ్మచారి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయాన్ని తెలుసుకున్న సమాజ సేవకుడు,కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాలకిషార్ రెడ్డి మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ 3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని కిషోర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్, కందికొండ రాజు, ఏంబాడీ రాజమౌళి, కునుమల్ల అనిల్ ,మాదాసి రాంబాబు మర్రి చేరాలు, కందికొండ సాంబయ్య ,కందికొండ రాజ్ కుమార్ ,ఏంబాడీ మహేందర్, ఏంబాడీ పరమేష్, చాపర్తి నరసింహా, రాములు, మల్లేష్ పాల్గొన్నారు.

జగ్గుతండాలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో తురుకోని కుంట చెరువులో ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు వద్ద శనివారం మండల కాంగ్రెస్ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి మల్యూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపీటీసీలు సనప సోమేష్, తిరుమల శైలజ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, భూక్య లక్ష్మీ, నాయకులు గట్ల గణేష్, తగిర సత్తిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బానోత్ రాము నాయక్, రాసమల్ల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, వెల్పుల శీను, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోడ రమేష్, భూక్య రవి నాయక్, రాధాకృష్ణ, మూడు వీరన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వెంకటపతి, పగడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేసవి తరగతుల నిర్వహణపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా జూనియర్ కాలేజీలు, అకాడమీలు నడిపిస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని స్వేరో స్టూడెంట్స్ యూని యన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవికాలంలో హనుమకొండ నగరంలో ఎటువంటి పర్మిషన్స్ లేకుండా అకాడమీ పేరు మీద జూనియర్ కాలేజ్ నడిపిస్తూ ఎంసెట్, నీట్ , జేఈఈచ మెయిన్స్ అని పేద విద్యార్థులను జలగల్లా పీడిస్తూ తల్లిదండ్రులు, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న అకాడమీ చైర్మన్‌లు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పర్యవేక్షణాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీడి అభిషేక్, ఉదయ్, సాయి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మత్స్యశాఖ చైర్మన్‌గా ప్రణయ్‌దీప్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ (మత్స్య శాఖ) చైర్మన్ గా దారబోయిన ప్రణయ్ దీప్ ముదిరాజ్ ను నియమించడం జరిగింది. హన్మకొండ మండలం గోపాల్‌పూర్‌కు చెందినా దారబోయిన ప్రణయ్ దీప్‌ను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ (మత్స్య శాఖ) చైర్మన్ గా నియమిస్తూ తెలంగాణా ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఉత్తర్వులు జారిచేశారు. ఈ సందర్భంగా దారబో యిన ప్రణయ్‌దీప్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ప్రజాభావన్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా తన నియమాకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

భూసార పరీక్షల ఆధారంగా పంట సాగు చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలోని మట్టి నమూనా సేకరించి భూసార పరీక్షలు చేయించి, వాటి ఫలితాల ఆధారంగా పంట సాగు చేసుకుని అధిక దిగుబడులు పొందాలని ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఫీల్డ్ ఫెసిలిటీర్ మోటే మోహన్ రావు రైతులకు సూచించారు. మండలంలోని కొప్పుల గ్రామంలో ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం రైతులకు భూసార పరీక్షలపై అవగాహన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ డైరెక్టర్ ఆడిదెల శ్రీనివాసరెడ్డి, రైతులు గుండారపు రవీందర్, రవి, బాబు, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.